మా కలం - సామాన్యుడి బలం
# నంది పత్రిక
జాతీయ తెలుగు దిన పత్రిక
RNI-APTEL/2023/88162
GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 217 | బుధవారం 12 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028



## అమరావతి రోడ్డు పనులకు హైకోర్టు పచ్చజెండా.. పిటిషన్లు కొట్టివేత









# ఆక్వా రైతులకు యూనిట్ కు రూ. 1.50 విద్యుత్ సబ్సిడీ అమలు

- రాష్ట్ర వ్యవసాయ మత్స్య శాఖ మంత్రి కింజరపు అచ్చే నాయుడు
- ఆక్వా రైతులపై విద్యుత్ భారాన్ని తగ్గించి వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు
- ఏడాది తీవ్రమైన ఎండల కారణంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఆక్వా రంగానికి ఇచ్చిన జీవో 57 కారణంగా జిల్లాలో 13 వేల మందికి మరో 3500 మందికి సబ్సిడీ ద్వారా లబ్ధి పొందుతారు
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

2లో

**పాలకొల్లు బ్యూరో చీఫ్ ఆగస్టు 11 నంది పత్రిక**

ఆక్వా జోన్, నాన్-ఆక్వా జోన్ నిబంధనలతో సంబంధం లేకుండా, అర్హులైన ఆక్వా రైతులందరికీ ప్రభుత్వం తరపున పూర్తి ప్రయోజనం చేకూరుస్తామని

రాష్ట్ర వ్యవసాయ మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పాలకొల్లు బ్రాడీపేట బైపాస్ రోడ్డులో మంగళవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆక్వా రైతుల కృతజ్ఞత మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, మరియు మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు, మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు , జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర వ్యవసాయ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు మాట్లాడుతూ, ప్రధానరంగం అయిన ఆక్వారంగానికి ఆక్వా జోన్, నాన్-ఆక్వా జోన్ అని తేడా లేకుండా 10 ఎకరాల పైబడి ఉన్న ఆక్వా రైతులందరికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం యూనిట్ విద్యుత్తు కు రూ. 1.50 పైసలు చొప్పున సబ్సిడీని అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన రైతులు ముందే జీవో ఆర్ టి నెంబరు విడుదల చేయడం జరిగిందని అన్నారు. అన్ని వర్గాలు నిండు మనసుతో ఆశీర్వదించడం వల్ల కూటమి పాలన అధికారంలోకి రావడం జరిగింది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా 2024 అధికారంలోకి వచ్చే సమయానికి ఆనందం కన్నా భయం ఎక్కువగా ఉండేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చడంతోపాటు, ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టడం జరిగిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 99 శాతం హామీలు అమలు చేయడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ఇవ్వనీ హామీలు కూడా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఇరిగేషన్ పనులు శాశ్వతంగా ఆధునికరించడం జరుగుతుందని రహదారులన్నీ వేయడం జరుగుతుందని అన్నారు. 26 నెలల కూటమి పాలనలో రైతులను అనేక విధాలుగా ఆదుకోవడం జరిగిందని అన్నారు. ఆక్వా రంగం ముఖ్యమంత్రి కి మానస పుత్రిక అని ఆక్వా రంగాన్ని దేశంలోనే

## నకిలీ పోలీసులతో ర్యాలీలా?



- పోలీసు వ్యవస్థను వైసీపీ నేతలు అవమానిస్తున్నారన్న అనిత
- క్రిమినల్ రాజకీయాలు చేసేవారికి రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదని వ్యాఖ్య
- వ్యవస్థలను దిగజార్చాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక

2లో

## దేశ నిర్మాణంలో భాగస్వాములు కండి

- 'పార్ట్నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్'కు సీఎం చంద్రబాబు పిలుపు
- 'రోడ్ డాక్టర్' పేరుతో గుంతల్లేని రహదారుల మిషన్
- ప్రజలు, ఉద్యోగులు అంతా భాగస్వాములు కావాలని సూచన
- జులై నెలలో 10.70 శాతం ఆర్థిక వృద్ధి నమోదు
- ఎల్ నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

2లో



# పరుగులు పెడుతున్న ఏపీ ఆర్థిక వ్యవస్థ..



- జాతీయ సగటును మించి ఏపీ ఆర్థిక వృద్ధి నమోదు
- 2025-26లో 9.9 శాతానికి చేరిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు
- వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో గణనీయమైన ప్రగతి
- ఎల్ నినో ప్రభావంపై సీఎం చంద్రబాబు ఆందోళన
- సంక్షోభంలోనూ 15% వృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు ఆదేశం

2లో

## ఇరాన్ నుంచి పొంచివున్న ముప్పు



2లో

సైనిక విమానంలో ట్రంప్ రహస్య ప్రయాణం
'వాషింగ్టన్ పోస్ట్ ' ఒక సంచలన కథనం

## ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..

2లో



## 'కేరళ' ఇకపై 'కేరళం'..



- కేరళ పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- విపక్షాల నిరసనల మధ్య చర్చ లేకుండానే ఆమోదముద్ర
- కేరళ అసెంబ్లీ చేసిన తీర్మానం మేరకు కేంద్రం చర్యలు

2లో

## ఉదయనిధి వ్యాఖ్యల దుమారం..

- "డ్రామాలొద్దు.. పని చూసుకో" అంటూ సందేశం
- వరుసగా పలు మోటివేషనల్ కోట్స్ షేర్ చేసిన నటి
- పోస్టులు ఎవరిని ఉద్దేశించాయనే చర్చ మొదలు
- ఉదయనిధి వ్యాఖ్యలపై ఇప్పటికే రాజకీయ దుమారం
- త్రిష మాత్రం ఎవరినీ నేరుగా ప్రస్తావించని వైనం

2లో





## డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'..



- సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- గతేడాది వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై నివేదిక కోరిన సీఎం
- వ్యాపార ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక
- హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్ష
- రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని ఆదేశం

2లో

## ఆనం అంటేనే అవినీతి

2లో



ఆత్మకూరులో ఇసుక దందా రాజ్యమేలుతోందన్న విక్రమ్ రెడ్డి
ఆనం ధనదాహానికి ఏడుగురు బలి అయ్యారని ఆరోపణ
జగన్ ను తిట్టి మంత్రి పదవి తెచ్చుకున్నారని ఎద్దేవా

# దేశ నిర్మాణంలో భాగస్వాములు కండి

ప్రజలు, ఉద్యోగులు, అధికారుల సమష్టి భాగస్వామ్యంతో 'పార్ట్‌నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా 'రోడ్ డాక్టర్' పేరుతో 'జీరో పాట్ హోల్ మిషన్'ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరంగా చేరువ చేయడం ద్వారా ప్రతి ఒక్కరినీ జాతి నిర్మాణంలో భాగస్వాములను చేయాలని ఆకాంక్షించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రతి అధికారి, ఉద్యోగి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టేలా 'రోడ్ డాక్టర్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పనులను చిత్తశుద్ధితో చేపట్టినప్పుడు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని, భోగాపురం విమానాశ్రయ పనుల పురోగతికి లభిస్తున్న స్పందనే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. వాస్తవాలను ప్రజలకు వివరిస్తే వారే ప్రభుత్వానికి అండగా నిలుస్తారని, కర్నూలులో డీఎస్సీ-2025 ఉపాధ్యాయ అభ్యర్థులు చేపట్టిన కార్యక్రమమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. జులై నెలలో రాష్ట్రం 10.70 శాతం ఆర్థిక వృద్ధిని సాధించిందని వెల్లడించిన ఆయన, రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నకిలీ పోలీసులతో ర్యాలీలా?

నకిలీ పోలీసులతో ర్యాలీలు నిర్వహిస్తూ వైసీపీ నాయకులు రాష్ట్ర పోలీసు వ్యవస్థను తీవ్రంగా అవమానిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ పార్టీ నేతలు ఇలాంటి దిగజారుడు చర్యలకు ఒడిగడుతున్నారని ధ్వజమెత్తారు. అసలు నకిలీ పోలీసుల ముసుగులో ర్యాలీలు చేస్తూ సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించిన ఆమె, ముసుగులు వేసుకుని క్రిమినల్ రాజకీయాలు చేసేవారికి రాజకీయాల్లో కొనసాగే అర్హతే లేదని తేల్చి చెప్పారు. పోలీసు వ్యవస్థ గౌరవాన్ని, విశ్వసనీయతను దెబ్బతీసే ఏ ఒక్క చర్యను కూడా కూటమి ప్రభుత్వం ఉపేక్షించబోదని హోంమంత్రి స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రభుత్వ వ్యవస్థలను దిగజార్చాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఘటనలో ర్యాలీలో పాల్గొన్న నకిలీ పోలీసులతో పాటు, వారి వెనకుండి నడిపించిన అసలు వైసీపీ సూత్రధారులపైనా చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత హెచ్చరించారు.

# 'కేరళ' ఇకపై 'కేరళం'..

కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ ప్రతిపాదించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. మంగళవారం విపక్ష సభ్యుల నినాదాలు, నిరసనల మధ్య ఎటువంటి చర్చ లేకుండానే ఈ బిల్లును సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఫలితంగా రాష్ట్రం పేరు మార్పు ప్రక్రియలో మరో కీలక ఘట్టం పూర్తయింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో లేకపోవడంతో, ఆయన తరఫున హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను ప్రవేశపెట్టారు. ఢిల్లీలో నిరసనకారులపై పోలీసుల చర్యలతో పాటు ఇతర కీలక అంశాలపై అమిత్ షా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ గందరగోళ పరిస్థితుల నడుమనే బిల్లుకు సభ ఆమోదం ముద్రవేసింది. మలయాళంలో తమ రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, అధికారికంగా కూడా అదే పేరును ఖరారు చేయాలని కేరళ శాసనసభ 2024 జూన్‌లో తీర్మానం చేసింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అనంతరం, రాష్ట్రపతి ఈ ముసాయిదా బిల్లును రాష్ట్ర అసెంబ్లీకి పంపారు. 2026 జులైలో అసెంబ్లీ దీనికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ బిల్లు ఆమోదంతో రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో సవరణలు జరగనున్నాయి.

# పరుగులు పెడుతున్న ఏపీ ఆర్థిక వ్యవస్థ..

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధి పథంలో పయనిస్తోంది. జాతీయ వృద్ధి రేటును అధిగమించి, వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్రం మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (+ూణూ) వృద్ధి రేటు 9.9 శాతానికి చేరుకున్నట్లు జులై 2026 నెలవారీ ఆర్థిక నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రణాళికా విభాగం అధికారులు ఈ నివేదికను సమర్పించారు. నివేదిక ప్రకారం, వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో రాష్ట్రం గణనీయమైన వృద్ధిని సాధించింది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రామిక రంగం 10.6 శాతం, సేవా రంగం 9.9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ముఖ్యంగా సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 304 శాతం, వాణిజ్య వాహనాల విక్రయాలు 51.6 శాతం, ఎస్‌టిపిఐ (ూ×) ఎగుమతులు 32.2 శాతం మేర పెరిగాయి. సాంకేతికత వినియోగం ద్వారా జీఎస్టీ వసూళ్లు 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరాయి. రాష్ట్రంలోకి పెట్టుబడుల ప్రవాహం కూడా ఆశాజనకంగా ఉంది. రూ. 2.88 లక్షల కోట్ల విలువైన మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల్లో 75.4 శాతం మేర గ్రౌండింగ్ పూర్తయింది. ఈ నివేదికను సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదైందని, కృష్ణా నదిలో నీటి లభ్యత లేక శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి ప్రధాన ప్రాజెక్టులు నిండలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సంక్షోభ పరిస్థితుల్లోనూ రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతినకుండా పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం 15 శాతం వృద్ధి రేటును సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రజలపై ధరల భారం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా నివేదికలు రూపొందిస్తే లక్ష్యాల సాధన సులభమవుతుందని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక, ప్రణాళికా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ం

# ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..

**'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనాలని మోదీ పిలుపు**

**ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని సూచన**

**స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని విజ్ఞప్తి**

**'వికసిత్ భారత్' నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపు**

**ఈ ఏడాది 'వందేమాతరం'కు ప్రత్యేక ప్రాధాన్యం**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా.. ఘర్ ఘర్ తిరంగా.. హర్ మన్ తిరంగా' అంటూ దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్‌ను షేర్ చేసుకున్న ప్రధాని.. ఆగస్టు 15ను గర్వంగా జరుపుకోవాలని సూచించారు. 'వికసిత్ భారత్' నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఇంటా హర్ ఘర్ తిరంగాను ఓ వేడుకగా మార్చుకుందాం" అని పేర్కొన్నారు. ఇటీవల 'ఎక్స్' వేదికగానూ మోదీ 'హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రజలను కోరారు. త్రివర్ణ పతాకం దేశ గర్వానికి ప్రతీక అని తెలిపారు. దేశం కోసం అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అది అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని 'వందేమాతరం' 150వ వార్షికోత్సవానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. దేశభక్తి, త్రివర్ణం పతాకంపై గర్వం, మాతృభూమిపై ప్రేమను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' ద్వారా జాతీయ పతాకంతో ప్రజలకు మరింత వ్యక్తిగత అనుబంధం ఏర్పడేలా ప్రోత్సహిస్తున్నారు.

# ఆక్వా రైతులకు యూనిట్ కు రూ. 1.50 విద్యుత్ సబ్సిడీ అమలు





రోల్ మోడల్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, ఈ ఏడాది తీవ్రమైన ఎండల కారణంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని, దీనివల్ల ఆక్వా రైతులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన తెలిపారు. గత 2014-19 మధ్యకాలంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. అయితే, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే వ్యవస్థ అంతా గాడి తప్పిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణ పనులను వేగవంతం చేశామని మంత్రి స్పష్టం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో 160 మెగావాట్ల ట్రాన్స్‌ఫార్మర్ పనులు ప్రగతిలో ఉన్నాయని, నరసాపురంలో కూడా నూతన సబ్‌స్టేషన్ నిర్మిస్తామని మంత్రి ప్రకటించారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆక్వా రైతులకు, సామాన్య రైతులకు లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థల ఆధునికీకరణ కోసం దాదాపు రూ.500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. పాలకొల్లులో కూడా నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూసేకరణ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యులపై భారం మోపిందని మంత్రి మండిపడ్డారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గడిచిన రెండు సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా కరెంట్ బిల్లు పెంచలేదని చెప్పడానికి తాను గర్వపడుతున్నానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది రైతులకు తమ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోందని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలతో పాటు చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్, సబ్సిడీల కోసమే ప్రభుత్వం ఏటా రూ.15 వేల కోట్లు భరిస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమమునకు అధ్యక్షత వహించిన. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆక్వా రైతులపై విద్యుత్ భారాన్ని తగ్గించి వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని అన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ కు రూ.1.50 పైసలు సబ్సిడీ ఇవ్వటం వలన ఎకరానికి 84 వేల రూపాయలు ఆదా అవుతుంది రూ .1100 కోట్లు కూటమి ప్రభుత్వం బరాయిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కానుమూరి రఘురామకృష్ణం రాజు మాట్లాడుతూ, ఆక్వా రంగానికి తిరుగులేని, అత్యంత ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని, అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా వనరులను సద్వినియోగం చేసుకోవడంపైనే మన విజయం ఆధారపడి ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆక్వా రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు వలస కార్మికుల కొరత, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా వంటి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కార్మికుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతోంది. రాబోయే మూడు, నాలుగేళ్లలో ఈ కొరత మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, స్థానికంగా పనివారు లభించని పరిస్థితిని అధిగమించడానికి 'ఆక్వా యూనివర్సిటీ' తక్షణమే ఆధునికీకరణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. తక్కువ మంది పనివారితోనే మెరుగైన ఫలితాలు సాధించేలా ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి. ముఖ్యంగా రొయ్యలు, చేపల పెంపకం, చెరువుల నిర్వహణ, మరియు దిగుబడి సేకరించడం ప్రక్రియలలో సరికొత్త మెషిన్లు, ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టాలి. సాంకేతికతపై ఇప్పుడే దృష్టి పెట్టకపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాం అని ఆయనఅన్నారు. ఆక్వా రైతులకు ఉన్న ఈ సువర్ణావకాశాన్ని నిజం చేసుకోవడానికి ప్రభుత్వ సహకారం, భాగస్వామ్యం ఎంతో అవసరం అని ఆయన అన్నారు. మన సమస్యలను, అవసరాలను ప్రభుత్వానికి సమర్థవంతంగా వివరించి, పరిష్కారాలు సాధించుకోవాలనీ, ఒకప్పుడు పశ్చిమ గోదావరిలో అందరి ఇళ్ల ముందు బెంజ్ కార్లు ఉంటాయని దేశమంతా చెప్పుకునేవారు. ఆ స్థాయిని మళ్లీ సాధించి, ప్రతి ఆక్వా రైతు ఇంటా సంపద, సంతోషం నింపడమే మన లక్ష్యమని అన్నారు. ఆక్వా రంగానికి అందమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి అందరూ కలిసికట్టుగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమమునకు అధ్యక్షత వహించిన. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆక్వా రైతులపై విద్యుత్ భారాన్ని తగ్గించి వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రూ.1.50 పైసలు కె సబ్సిడీ అమలు చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని అన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ కు రూ.1.50 పైసలు సబ్సిడీ ఇవ్వటం వలన ఎకరానికి 84 వేల రూపాయలు ఆదా అవుతుంది రూ .1100 కోట్లు కూటమి ప్రభుత్వం బరాయిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఆక్వా రంగానికి అందరికీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 57 కారణంగా జిల్లాలో 13,000 వేలమందికి మరో 3,500 మంది ఈ సబ్సిడీ ద్వారా లబ్ధి పొందుతారని అన్నారు. ఆక్వా రైతులకు ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం ముందుండి వారి సమస్యలను తీర్చడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మరియు ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆక్వా రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, ఆక్వాహబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయుడు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, ఆర్డీవో దాసిరాజు, కూటమి ప్రభుత్వం నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# పబ్లిక్ నోటీస్.

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా Veeram Prasadreddy S/o Veeram Shivaram Reddy, H-NO- 3-6, 10 Bollavaram village, Nandikotkur (Mandal), Nandyal (dist.) **04-08-2026** నేను జిరాక్స్ కాపీల కోసం బొల్లవరం నుండి బ్రహ్మణకొట్కూర్ వెళ్తుండగా అసలు రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రమాదవశాత్తు పోగొట్టుకున్నాను నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ SRO జారీ చేసిన రిజిస్ట్రేషన్ నంబర్ **123/1970** గల రిజిస్ట్రేషన్ పత్రాలు ఎవరికైనా దొరికిన యడల ఈ కింది అడ్రస్ కు మరియు మొబైల్ నెం :**9000007242** అంద చేయగలరు మరియు దీనిపై జరుగు క్రయవిక్రయాలు చెల్లనిరవని తెలియజేయడమైనది.

# ఆనం అంటేనే అవినీతి

ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ప్రశ్నించడమే పెద్ద పాపమన్నట్లుగా అధికారులు, పోలీసులు వ్యవహరిస్తున్నారని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నియోజకవర్గంలో మేకపాటి కుటుంబానికి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఉందని, తమ అభిమానులను, సానుభూతిపరులను ఉద్దేశించి మంత్రి నీచమైన వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు. ఆనం గెలిచినప్పటి నుంచి ఆత్మకూరులో ఇసుక దందా, చికెన్ వేస్ట్ మాఫియాలు విచ్చలవిడిగా రాజ్యమేలుతున్నాయని, మర్రిపాడులో ఇసుక కొండనే మాయం చేశారని విక్రమ్‌రెడ్డి ఆరోపించారు. మంత్రి ధనదాహానికి ఏడుగురు బలికావడమే కాకుండా, చివరకు పోలీస్ స్టేషన్ల నుంచే మామూళ్లు వసూలు చేసే నీచ సంస్కృతికి తెరతీశారని దుయ్యబట్టారు. ఐదేళ్లకోసారి పార్టీలు మారే ఊసరవెల్లి నైజం ఆనందేనని, జగన్‌ను తిట్టి మంత్రి పదవి తెచ్చుకున్న చరిత్రహీనుడని ఎద్దేవా చేశారు. కేవలం ఇసుక దందా ద్వారానే నెలకు రూ.3 కోట్లు ఆర్జిస్తున్నారని విమర్శిస్తూ.. "ఆనం అంటే అవినీతి, అవినీతి అంటే ఆనం" అని అభివర్ణించారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకోవడానికైనా, రాజీనామా చేయడానికైనా సిద్ధమని, ఈ సవాల్‌ను స్వీకరించే దమ్ము ఆనంకు ఉందా అని నిలదీశారు.

# ఇరాన్ నుంచి పొంచివున్న ముప్పు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో టర్కీ పర్యటన ముగించుకుని తిరిగి వెళ్తున్నప్పుడు బ్రిటన్ కు అత్యంత రహస్యంగా ప్రయాణించినట్లు 'వాషింగ్టన్ పోస్ట్ ' ఒక సంచలన కథనాన్ని ప్రచురించింది. ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికల భయంతో ఆయన అందరూ భావించినట్లు ఎయిర్‌ఫోర్స్ వన్‌లో కాకుండా మరో సైనిక విమానంలో రహస్యంగా ప్రయాణించారని ఆ కథనం పేర్కొన్నది. వివరాల్లోకి వెళ్తే.. టర్కీ రాజధాని అంకారాలో నాటో సదస్సు ముగిశాక ట్రంప్.. కెమెరాల ముందు పాత ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం ఎక్కారు. అయితే ఆ తర్వాత ఆయనను ఒక ఎయిర్‌పోర్ట్ క్యాటరింగ్ ట్రక్కు ద్వారా రహస్యంగా మరోచోట ఉన్న చిన్న సైనిక విమానం (ఎయిర్‌ఫోర్స్ సి-32ఏ) వద్దకు తరలించారు. ఆ విమానంలోనే ఆయన బ్రిటన్‌కు చేరుకున్నారని అమెరికా అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. ట్రంప్ ప్రయాణిస్తున్నట్లు అందరూ భావించిన ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం కూడా కొన్ని నిమిషాల తేడాతో అక్కడికి చేరుకుంది. పాత జ్ఞాపకాల కోసం ఈ విమానంలో ప్రయాణిస్తున్నట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేసినప్పటికీ అసలు కారణం ఇరాన్ నుంచి పొంచి ఉన్న భద్రతా ముప్పేనని స్పష్టమవుతోంది. ఈ కథనంపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. 'అధ్యక్షుడిపై అమెరికా శత్రువులు కన్నేశారు. వారి నుంచి రక్షణ కల్పించడానికి మా వద్ద ఉన్న అన్ని మార్గాలను ఉపయోగిస్తాం' అని కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవ్ చుంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈ రహస్య ప్రయాణంపై పెంటగన్ ఇంకా స్పందించలేదు.

# ఉదయనిధి వ్యాఖ్యల దుమారం..

తమిళనాడు రాజకీయాల్లో ప్రకంపనలు రేపిన ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో నటి త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి. ఉదయనిధి వ్యాఖ్యలపై ఆమె నేరుగా స్పందించకపోయినా.. వరుస పోస్టులతో పరోక్షంగా ఆయనకు సమాధానం ఇచ్చారా? అనే చర్చ మొదలైంది.తన అమ్మమ్మ 98వ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన ఫొటోలను త్రిష ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పంచుకుంది. వాటితో పాటు కొన్ని సందేశాలను కూడా షేర్ చేసింది. "ఈ వయసులోనూ డ్రామాలు చేయడం ఏంటి? నీ పని నువ్వు చూసుకో.. డబ్బు సంపాదించుకో.. ప్రశాంతంగా ఉండు" అంటూ ఉన్న పోస్ట్‌ను పంచుకుంది. దానికి కనుబొమ్మ పైకెత్తిన ఎమోజీని జత చేసింది.మరో సందేశంలో "మీరు చేసే ప్రతి పనీ తిరిగి మీ దగ్గరకే వస్తుంది. మంచిగా ఉండండి.. మంచే చేయండి" అని ఉంది. "ఇకపై మీకు అన్నీ సవ్యంగా జరిగే అధ్యాయం మొదలైంది" అనే మరో సందేశాన్ని కూడా ఆమె పంచుకుంది. "రిస్క్ తీసుకునేవారే గెలుస్తారు" వంటి సందేశాలు కూడా ఉన్నాయి."ఒకప్పుడు కోరుకున్న జీవితంతో ఇప్పుడు ఉక్కిరిబిక్కిరవడం ఎంత గొప్ప అదృష్టం" అంటూ మరో పోస్ట్‌ను త్రిష షేర్ చేసింది. అయితే ఈ పోస్టులన్నీ ఉదయనిధిని ఉద్దేశించేనా? అన్న దానిపై ఆమె స్పష్టత ఇవ్వలేదు. ఇటీవల కావేరీ జలాల అంశంపై తంజావూరులో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఉదయనిధి ప్రసంగించారు. ఈ సందర్భంగా త్రిష పేరుతో నినాదాలు రావడంతో ఆయన చేసిన వ్యాఖ్య వివాదాస్పదమైంది. దీనిపై రాజకీయంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో త్రిష తాజా పోస్టులు చర్చనీయాంశంగా మారాయి.

# అమరావతి రోడ్డు పనులకు హైకోర్టు పచ్చజెండా.. పిటిషన్లు కొట్టివేత

రాజధాని అమరావతిలో అత్యంత కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది. విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రాజెక్టును నిలిపివేయలేమని స్పష్టం చేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ను పలువురు రైతులు హైకోర్టులో సవాలు చేశారు. అధికారులు చట్టపరమైన నిబంధనలను పాటించలేదని, కాబట్టి ఆ నోటిఫికేషన్‌ను, తత్సంబంధిత ప్రక్రియను రద్దు చేయాలని వారు తమ పిటిషన్లలో కోరారు. ప్రభుత్వ పక్షాన అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, భూసేకరణ ప్రక్రియ.

## జగజ్జనని అమ్మవారికి చీరే సారే బోనాలు సమ ర్పించి కోటపాడు గ్రామస్తులు.



**శిరివెళ్ల (నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన మహిళలు గ్రామస్తులు ప్రముఖులు ఆషాఢ మాసం శుభ సందర్భంగా నంద్యాలలో కొలువుదీరిన శ్రీ జగజ్జనని అమ్మవారికి పుట్టింటి చీర సారె బోనాలు సమర్పించారు. ఆధ్యాత్మికంగా సాంప్రదాయబద్ధంగా, మేళతాళాలు మంగళ వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగింపుగా వెళ్లి సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఆషాఢ మాసం హిందూ సంప్రదాయంలో అమ్మవారికి అత్యంత విశిష్టమైనది. ఈ మాసంలో అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులు వంటి మంగళద్రవ్యాలను సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఇందులో భాగంగానే శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన మహిళలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో గ్రామం నుండి జగజ్జనని అమ్మవారి ఆలయానికి చేరుకొని సాంప్రదాయ భక్తంగా భక్తిశ్రద్ధల మధ్య తమ ముక్కులను తీర్చుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో, భక్తి పాటలు అలపిస్తూ జయ జయ ద్వానాల మధ్య నంద్యాల పుర వీధులలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. కోటపాడుగ్రామ ప్రజలతోపాటు సమాజంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో దీవించాలని అమ్మవారిని పవిత్ర హృదయంతో ఆరాధించినట్లు తెలియజేశారు.



## పుట్లంపల్లిలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం



**కడప:** నగరంలోని 15వ డివిజన్ పుట్లంపల్లిలో దొండకొండ గంగమ్మ గుడి నుంచి నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాలనా విజయాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. కడప అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి కోడూరులో మహిళలకు అవగాహన సదస్సు





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 11:** జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో సీజన్లో వచ్చే వ్యాధులపై మంగళవారం మలేరియా ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలందరినీ సమైక్యపరిచి ఒక సమావేశాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు కాబట్టి, ఇళ్ళ ముందర నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న కారణంగా దోమలు పుట్టుకొచ్చి ప్రజలను వ్యాధుల బారిన పడేస్తాయని అన్నారు. వర్షాకాలంలో దోమకాటు కారణంగా ప్రజలు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని మహిళలకు సూచించారు. ఇళ్ళ ముందర ఉన్న గచ్చులను మూడు రోజులకు ఒకసారి శుభ్రం చేసుకోవాలని అన్నారు. కొబ్బరి చిప్పలు, టైర్లు వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే, వ్యాధులు దరిచేరవని, మహిళలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల వల్ల పంట నష్ట పోయిన ఎంబాయి రుద్రవరం గ్రామాల రైతులు.

**నకిలీ విత్తనాలను అమ్మిన కంపెనీ యాజమాన్యంనుతో పాటు సీడ్ షాప్ యజమానిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.**
**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంబిఅడ్డు అదుపు లేని విత్తన కంపెనీల దోపిడీబి బలవుతున్న రైతులు.**
**నష్ట పరిహారం ఇవ్వాలని ఎపి.రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటి డిమాండ్.**

**బేతంచెర్ల ఆగస్టు 11(నంది పత్రిక).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఎంబాయిం మరియు రుద్ర వరం గ్రామాలలో సుమారు 4 వందల ఎకరాలలో, నకిలీ పత్తి విత్తనాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఎకరాకు ఒక లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎపి.రైతు సంఘం జల్లా ఉపాధ్యక్షులు లంకా సుబ్బ రాయుడు, రైతు సంఘం బేతంచెర్ల నాయకులు బి.సంజీవ నాయుడు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.మధుశేఖర్ డిమాండ్ చేశారు.మంగళవారం వీరు పత్తి పంట సాగు పొలాలను పరిశీలించారు.రైతులతో మాట్లాడారు. రైతులు మాట్లాడుతూ,ఈ నకిలీ పత్తి విత్తనాల వల్ల,పత్తి చెట్టుకు పూత రాలిపోతున్నది. పిందెలు కూడా రాలి పోయి, అపార నష్టం వాటిల్లాందిని బోరున విలపించారు.నకిలీ పత్తి విత్తనాలు ఉత్పత్తి చేసిన కంపెనీ యాజమాన్యం పైన, మరియు విక్రయించిన సీడ్స్ షాపు యజమాని పైన,చట్ట పరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని,రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగం నకిలీ విత్తనాల బారిన పడి, నష్టపోవడానికి ప్రధాన కారణం విత్తనాలు సరఫరా చేసే బాధ్యత నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుకోవడమే అని అన్నారు. రైతుల సంక్షేమం కొరకు ఎపి.రైతుసంఘం అండగా ఉంటుందని, రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందని గ్రామాల రైతులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో నకిలీ పత్తి పంట సాగు రైతులు మధుబాబుగౌడ్,మహబూబ్ బాష,దసగిరి,వీరారెడి,రామన్న,వలి,శాలిమయ్య,మనోహర్,మదయ్య,చిన్న మాబు,నాగేషు,బుడే సాహెబ్,హరి, భోగయ్య,అంజి, మియ్య తదితర రైతులు పాల్గొన్నారు.





## నీరు నిలువ ఉంటే రోగాలను కొనితెచ్చుకున్నట్లే!

### స్టేట్ కన్సల్టెంట్ కొండారెడ్డి - డిఎంఓ చంద్రశేఖర రావు



**మిడుతూరు పల్లె వెలుగు ఆగస్టు 11:** ఇళ్ళ ముందర నీరు నిలువ ఉంటే రోగాలను తెచ్చుకున్నట్లేనని స్టేట్ కన్సల్టెంట్ ఎంటమాలజిస్ట్ కొండారెడ్డి, నంద్యాల జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు అన్నారు. మంగళవారం నందికొట్కూరు నియోజకవర్గంలోని మిడుతూరు మండలంలోని కడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగులుటి గ్రామాన్ని అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇళ్ల ముందర వర్షపు నీళ్ళు నిల్వ ఉంచుకోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది అవకాశము ఉంటుందని అన్నారు. స్వల్ప కాలంలోనే నిల్వ ఉన్న ప్రాంతంలో దోమలు పుట్టుకొచ్చి, ప్రజలపై దాడి చేసి వ్యాధుల బారిన పడేస్తాయని అన్నారు. ఈ విషయంపై ప్రజలు అప్రమత్తమై ఇళ్ల ముందర నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గచ్చులు, టైర్లు, కొబ్బరి చిప్పలలో కూడా నీరు నిల్వ ఉన్న కారణంగా దోమలు ప్రబ లే ప్రమాదం ఉందని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు ఎప్పటికప్పుడు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. గచ్చులను పరిశీలించి, ఆ ప్రాంతాలలో అభేట్ ద్రావణాన్ని చల్లించారు. మలేరియా సిబ్బంది గ్రామంలో దోమల మందు పిచికారి చేసే విధానాన్ని కొండారెడ్డి చంద్రశేఖర రావులు పరిశీలించారు. తర్వాత కడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు పరిశీలించారు. రక్త పరీక్షల నమూనాలను అధికారులు ఇద్దరు స్వయంగా పరిశీలించారు. ప్రజలు వ్యాధుల బారిన పడినప్పుడు సిబ్బంది సత్వరమే స్పందించి వైద్య సేవలు అందించడంలో సహకరించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, కడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజు, సిహెచ్ఓ సురేష్,ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు ఉన్నారు.



## ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, స్కూల్స్, కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

### డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కమిటీ




**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 11 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు పాటించకుండా కొన్ని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు నిర్వహిస్తున్నారని, సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నంద్యాల పట్టణ కార్యదర్శి శివ డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు, కోచింగ్ సెంటర్లు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం, సరైన మౌలిక వసతులు లేకుండా తరగతులు నిర్వహించడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరింది.ముఖ్యంగా ప్రభుత్వ అనుమతులు, గుర్తింపు, ఫైర్ సేఫ్టీ, భవన భద్రత తదితర అవసరమైన నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అనే విషయాన్ని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలి.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న విద్యా సంస్థల విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నంద్యాల పట్టణంలోని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, స్కూల్స్, కాలేజీలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని సంస్థలను గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది.అలాగే విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి, విద్యా సంస్థల్లో నిబంధనల ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరింది.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులను కలుపుకుని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి సాయి ఉపాధ్యక్షులు మా భాష నరేంద్ర ఇర్ఫాన్ భాష తదితరులు పాల్గొన్నారు.ఎ

## ఎస్బీఐలో భారీ రిక్రూట్‌మెంట్.. 9 వేలకు పైగా పోస్టులు

ప్రభుత్వ రంగ 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఎస్బీఐ) నిరుద్యోగులకు శుభవార్త అందించింది. దేశవ్యాప్తంగా 9,124 జూనియర్ అసోసియేట్ (కస్టమర్ సపోర్ట్ & సేల్స్) పోస్టుల భర్తీకి మంగళవారం భారీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఆగస్టు 11న ప్రారంభం కాగా, అభ్యర్థులు ఆగస్టు 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా విభాగంలో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా 2026 డిసెంబర్ 31 నాటికి ఉత్తీర్ణత పత్రం సమర్పించే షరతుతో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 2026 ఏప్రిల్ 1 నాటికి అభ్యర్థుల వయసు 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వ్ కేటగిరీల వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా హైదరాబాద్ సర్కిల్ (తెలంగాణ) పరిధిలో 260 పోస్టులను కేటాయించారు. జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు దరఖాస్తు రుసుము రూ.750 కాగా, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు.

## పొట్లంపల్లిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి...



**నంది ప్రతినిధి, ఆగస్టు 11,** కడప నగరంలోని 15 డివిజన్ పొట్లంపల్లి దొండకొండ గంగమ్మ గుడి నుంచి నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గత రెండేళ్లుగా పోటీలు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, విజయాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వ పాలన విజయాలకు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజల అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రజలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అభిప్రాయాలను తెలుసుకొని ప్రజాసంక్షేమం మరియు కడప అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడప నగర ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంకల్పంతో బ్రహ్మ సాగర్ నుంచి కడప నగరానికి ప్రతిరోజు 10 కోట్ల లీటర్ నీరు అందించే విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, రూ.575 కోట్ల నిధులు మంజూరు..**

**నంది ప్రతినిధి, ఆగస్టు 11, కడప జిల్లా,** ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి వారు అభినందనీయులు. ఇప్పటికీ పనులు ప్రారంభం కావడంతో కడప నగర ప్రజలు హర్షా తి రేఖలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నగరానికి సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకంగా మారనుశీ ది. కడప నీటి కొడత లేకుండా చేయడమే లక్ష్యం.. ప్రజల దాహం తీర్చుకోవడమే మా ధ్యేయం. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

## శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ (ఆటోనమస్) కళాశాలకు మరో ఘనత



**పాణ్యం. ఆగస్ట్ 11 . (నంది పత్రిక ):**శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్)కు చెందిన విద్యార్థి పాణ్యం సోమశేఖర్ రెడ్డి ప్రతిష్ఠాత్మకమైన "అత్యుత్తమ ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ విద్యార్థి వాలంటీర్ పురస్కారం 2026"ను అందుకున్నారు.హైదరాబాద్‌లో నిర్వహించిన "ఆల్ హైదరాబాద్ కంప్యూటర్ సొసైటీ స్టూడెంట్ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా, ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ హైదరాబాద్ చాప్టర్" ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. జూలై 31 నుంచి ఆగస్టు 1, 2026 వరకు జరిగిన ఈ సదస్సుకు" భవిష్యత్తును గణించడం" అనే థీమ్‌గా నిర్ణయించారు. ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ కార్యకలాపాల్లో విద్యార్థి వాలంటీర్‌గా సోమశేఖర్ రెడ్డి అందించిన విశిష్ట సేవలు, నాయకత్వ లక్షణాలు, వృత్తిపరమైన నిబద్ధత, ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ కమ్యూనిటీ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును అందజేశారు.హైదరాబాద్ సెక్షన్ మరియు ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ హైదరాబాద్ చాప్టర్‌కు చెందిన ప్రముఖ ప్రతినిధుల సమక్షంలో ఆయనకు ప్రశంసాపత్రం, అవార్డు అందజేశారు. అవార్డు ధ్రువపత్రంపై ఐఈఈఈ సిఎస్ హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి మహేష్ నిరాటి, ఐఈఈఈ హైదరాబాద్ విభాగం చైర్ కె. మోహన్ రైడు, ఐఈఈఈ హైదరాబాద్ విభాగం చైర్మన్ నారాయణ ప్రతినిధుల సమక్షంలో అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు.సోమశేఖర్ రెడ్డి సంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐఈఈఈ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు వాలంటీర్ స్పిరిట్‌ను పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఆయన సాధించిన ఈ ఘనతపై కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం, మరియు ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ స్టూడెంట్ చాప్టర్ సలహాదారు డా. ఎస్.ఎం.డి. ఫారూక్ తో పాటు కళాశాల అధ్యాపకులు సోమశేఖర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి, ఆయన భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి ఐఈఈఈ వేదికపై సాధించిన ఈ గుర్తింపు కళాశాలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తన విజయానికి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం, ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ చాప్టర్ సలహాదారు డా. ఎస్.ఎం.డి. ఫారూక్, అధ్యాపకులు, ఐఈఈఈ మెంటార్లు, సహచర వాలంటీర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

## పవిత్రమైన మొక్క యాత్రకు బయలుదేరి వారికి కడప విమానాశ్రయంలోని ఇమిగ్రేషన్ ఏర్పాటు చేయాలి...

**నంది ప్రతినిధి, ఆగస్టు 11, కడప జిల్లా,** పవిత్రమైన మక్కాయాత్ర హజ్ యాత్రకు బయలుదేరేవారికి కడప విమానాశ్రయంలోనే ఇమిగ్రేషన్ ఏర్పాటు చేయాలి... హజ్ యాత్రకు వెళ్లే వారిని కడప ఎయిర్పోర్ట్ నుండి నేరుగా జిద్దా ఎయిర్పోర్టుకు విమానం వెళ్లే ఏర్పాట్లు చేయాలి....., ఆంధ్రప్రదేశ్ ఉలేమా అయిమ్మ కమిటీ కడప. కడప జిల్లా విమానాశ్రయం అన్ని రకాలుగా అభివృద్ధి చెంది అన్ని వసతులు కలిగి ఉన్నదని, కడప జిల్లా రాయలసీమ మధ్యలో ఉంది కాబట్టి కడప జిల్లా తో పాటు అన్నమయ్య అనంతపురం హిందూపురం కర్నూలు నెల్లూరు జిల్లాలకు చెందిన హాజీలను కడప ఎయిర్పోర్టులో ఇమిగ్రేషన్ ఏర్పాటు చేసి కడప నుండి నేరుగా జిద్దా ఎయిర్పోర్టుకు విమానం చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని, దీనివల్ల రాయలసీమ హాజీలకు చాలా మేలు జరుగుతుందని ,అలాగే కడపలో ఉన్న హజ్ హౌస్ను వాడుక లోకి తీసుకురావాలని, ఇతర జిల్లాల నుంచి వచ్చే హాజీలను భవనం లో వసతి ఏర్పాటు చేయాలని, హజ్ యాత్ర ముగిసిన తర్వాత విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లు ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గారికి కడప జిల్లా కలెక్టర్ గారి ద్వారా వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో మౌల్వీలు మహమ్మద్ అలీ బద్దాదీ సాహెబ్ ,వలీల్లా హుస్సేనీ సాహెబ్, నేమాతుల్లా సాహెబ్, అబ్దుల్ రెహమాన్ సాహెబ్, ఫాక్రుద్దీన్ సాహెబ్, టిడిపి నాయకుల అమీర్ బాబు గారు, డీసీసీ మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్ గారు, సంఘ సేవకులు సలావుద్దీన్ గారు తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా స్వర్గీయ బుడ్డా వెంగళరెడ్డి విగ్రహావిష్కరణ





## రైతాంగానికి సాగునీరు అందించేందుకు విశేష కృషి చేసిన మహనీయుడు: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

**వెలుగోడు, ఆగస్టు 11 (నంది పత్రిక):** స్వర్గీయ బుడ్డా వెంగళరెడ్డి 27వ వర్ధంతిని పురస్కరించుకుని వెలుగోడు తెలుగుగంగ జలాశయం వద్ద ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెలుగోడు మండలంలోని రైతులు, బుడ్డా కుటుంబ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై బుడ్డా వెంగళరెడ్డికి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వర్గీయ బుడ్డా వెంగళరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**సాగునీటి కోసం విశేష కృషి** అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి. రామారావు తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టి రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటి సౌకర్యం కల్పించిన ఎన్‌టీఆర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. అదే స్ఫూర్తితో స్వర్గీయ బుడ్డా వెంగళరెడ్డి వెలుగోడు మండల రైతాంగ ప్రయోజనాల కోసం ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా 'వన్-ఆర్' తూము ఏర్పాటుకు కృషి చేసి సుమారు 15 వేల ఎకరాలకు సాగునీరు అందేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. రైతుల సంక్షేమం, సాగునీటి సౌకర్యం కోసం బుడ్డా వెంగళరెడ్డి చేసిన సేవలను ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మరువరని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు బుడ్డా కుటుంబం కృషిశ్రీశైలం నియోజకవర్గంలో సాగునీటి రంగ అభివృద్ధికి బుడ్డా కుటుంబం తరతరాలుగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి అన్నారు. నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి బుడ్డా కుటుంబం నిరంతరం కృషి చేసిందని తెలిపారు. రైతుల అభ్యున్నతి, సాగునీటి వసతుల కల్పనకు తమ కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. బుడ్డా వెంగళరెడ్డి విగ్రహాన్ని తెలుగుగంగ జలాశయం వద్ద ఏర్పాటు చేయడం ద్వారా ఆయన చేసిన సేవలను భవిష్యత్ తరాలకు గుర్తుండేలా చేసినట్లయిందని పలువురు నాయకులు పేర్కొన్నారు.

**భారీగా తరలివచ్చిన రైతులు, అభిమానులు**

విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెలుగోడు మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు, బుడ్డా కుటుంబ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమం సందర్భంగా బుడ్డా వెంగళరెడ్డి సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు అన్నారపు శేషిరెడ్డి, కంచర్ల గోవిందరెడ్డి, కురుకుంద మల్లికార్జునరెడ్డి, మౌళి ఈశ్వర్‌రెడ్డి, నల్లకాలువ నరసింహారెడ్డి, అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, ఖలీల్ ఖాన్, మండ్ల శంకర్‌రెడ్డి, అమీర్ హంజా, రఘుస్వామిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, శ్రీశైలం శ్రీనివాసరెడ్డి, అమలాపురం రవీంద్రబాబు, వేణుగోపాల్, జూటూరు కృష్ణారెడ్డి, బుక్కాపురం శివయ్య చౌదరి, రేగడగూడూరు రామసుబ్బారెడ్డి, కంచర్ల సురేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, మాజీ ఎంపీపీ సీతమ్మ, మైనారిటీ నాయకుడు సిరివెళ్ల రజాక్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, పాములపాడు హరినాథ్‌రెడ్డి, అబ్దుల్లాపురం భాష, తదితరులు పాల్గొన్నారు.

వారితో పాటు పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బుడ్డా కుటుంబ అభిమానులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వరి వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే ముద్దు!

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం



**వెలుగోడు, ఆగస్టు 11 (నంది పత్రిక):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, నీటి లభ్యత తక్కువగా ఉన్నందున వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అధికారులు సూచించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెలుగోడు మండలంలోని మోత్కూరు రైతు భరోసా కేంద్రాల్లో మంగళవారం 'పొలం పిలుస్తుందిరైతన్న మీ కోసం: ఎల్‌నినో పరిస్థితులుకార్యాచరణ ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగోడు మండల వ్యవసాయ అధికారి స్వాతి, రైతులతో సమావేశమై ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, పంటల ఎంపిక, నీటి వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

**ఇప్పటికే వేసిన పంటలను కాపాడుకోవాలి** వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఇప్పటికే సాగు చేసిన పంటలను ఎలా సంరక్షించుకోవాలి, పంటలకు నీటి కొరత ఏర్పడిన సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలను రైతులకు వివరించారు. పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన సమయంలో తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.

**ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి** ఇంతవరకు ఎలాంటి పంటలు సాగు చేయని రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో, వర్షాభావాన్ని తట్టుకునే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. పిడిఎంఎస్ కిట్లు, పెలటైజేషన్‌పై అవగాహనప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న పిడిఎంఎస్ కిట్ల వినియోగం, అలాగే పెలటైజేషన్ పద్ధతి ద్వారా విత్తనాలు విత్తే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో పంటలు సాగు చేసేందుకు ఈ పద్ధతులను ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలను అనుసరించాలని ఈ సందర్భంగా సూచించారు.

# స్తంభాలు వేశారు.. వైర్లు మరిచారు!

## ఆత్మకూరు అర్బన్ కాలనీలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం!:సిపిఎం

## ఆత్మకూరు :మూడేళ్లుగా 'మొండి' స్తంభాలే దిక్కు..

## రాత్రివేళల్లో జనం అల్లాకల్లోలం!

## కరెంట్ స్తంభాలొచ్చాయి.. కాంతి ఏదీ? అంధకారంలో ఆత్మకూరు అర్బన్ కాలనీ వాసులు!

**నంది పత్రిక ఆత్మకూరు..** అధికారుల'వెంటనే విద్యుత్ తీగలు వేయాలి'అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, పట్టణ నాయకులు, డి.రామ్ నాయక్, శాఖ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ లు డిమాండ్ చేశారు.

**మంగళవారం కొత్త స్తంభాలు వేసి.. వదిలేసిన వైనం!**

వెంటనే విద్యుత్ తీగలు ఏర్పాటు చేయాలి అని ఆత్మకూరు అర్బన్ కాలనీలో సిపిఎం పార్టీగాస్థానికులతో కలిసి నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీలో అధికారుల నిర్లక్ష్యం కాంతి రేఖలను అంధకారంలో ముంచెత్తుతోంది. కాలనీలోని మాబు ఇంటి వద్ద నుంచి టైలర్ రషీద్ ఇంటి వరకు, అక్కడి నుంచి గౌండ బుడంస ఇంటి వరకు విద్యుత్ స్తంభాలు నాటి ఏకంగా మూడేళ్లు గడుస్తున్నా.. నేటికీ వైర్లు ఏర్పాటు చేయకపోవడం అటకెక్కించిన పాలనకు అద్దం పడుతోంది. స్తంభాలు వేసి అధికారులు చేతులు దులుపుకోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాఢాంధకారంలో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించాలంటే ప్రజలు, ముఖ్యంగా మహిళలు భయాందోళన చెందుతున్నారు. ఈ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మంగళవారం నాటి నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కాలనీవాసులు విరుచుకుపడ్డారు. "విద్యుత్ తీగలు లేని స్తంభాలు కాలనీలో మొండి గోడల్లా దర్శనమిస్తున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులు సంచరించే ఈ వీధుల్లో చీకటి కారణంగా ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే బాధ్యత ఎవరిది?" అని ఘాటుగా ప్రశ్నించారు. అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల కాలనీవాసులకు నిత్యం ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని మండిపడ్డారు.

**డిమాండ్లు:** అర్బన్ కాలనీలోని మొండి స్తంభాలకు తక్షణమే విద్యుత్ తీగలు (వైర్లు) అమర్చి, వీధి దీపాలు వెలిగించాలి. చీకటి సాకుగా భావించి అపశ్రుతులు జరగకముందే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించాలి. లేకపోతే కాలనీ ప్రజలతో కలిసి విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా సీపీఎం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, రమీజాబీ, ముబీన, మెహరూన్ బి,హుస్సేన్ బి, రేష్మ,రెహానా , సమీర్,షేక్షా,మా భాష, టైలర్ రషీద్, అన్వర్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్‌సీపీ నాయకుడు మస్తాన్ ఖాన్ మాతృమూర్తికి మాజీ మంత్రి బుగ్గన నివాళులు



**నందిపత్రిక -ప్యాపిలి** ప్యాపిలి పట్టణానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకుడు మస్తాన్ ఖాన్ మాతృమూర్తి సోమవారం కన్నుమూయగా, మంగళవారం వారి పార్థివ దేహానికి మాజీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి బుగ్గన మృతురాలికి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం మస్తాన్ ఖాన్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తల్లిని కోల్పోవడం ఏ బిడ్డకైనా పూడ్చలేని లోటని, ఈ కష్ట సమయంలో పార్టీ పరంగా, వ్యక్తిగతంగా మస్తాన్ ఖాన్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గజేంద్ర నాథ్ రెడ్డి, ఎర్రగుంట్లపల్లె వెంకటేశ్వర రెడ్డి,కృష్ణారెడ్డి,భువనేశ్వర్ రెడ్డి, రాజా మురళి, కొలిమి బషీర్, ప్రభాకర్ రెడ్డి,వి శ్రీనివాసరెడ్డి,నిజాముద్దీన్, జింకల అంజి, చిన్న రామంజి, పూజారి శీను,పాండు, జాకీర్,ఇమాముద్దీన్, రమణ,రామ్మూర్తి పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్య సాధనకు ప్రణాళికలు రూపొందించాలి.

## కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 11 నంది పత్రిక** స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యాల సాధనలో భాగంగా తిరుపతి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళికకు అధికారులు అందరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. తిరుపతి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించే అంశాలపై కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శారదాదేవి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సి.వి.ఏ.పి.బృందం పాల్గొన్నారు. పెహలా ఇండియా ఫౌండేషన్ కోఆర్డినేటర్లు సౌరబ్, శిరీష మరియు వారి బృందం అధికారులకు శిక్షణ అందించారు. తిరుపతి నియోజకవర్గంలోని సేవారంగం, పర్యాటకం ఉద్యానవనం, పరిశ్రమలు,వ్యవసాయం, పశుసంపద, తదితర రంగాల అభివృద్ధి సామర్థ్యాలను గుర్తించి, వాటి ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నాణ్యమైన డేటా ఆధారంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ణయించి, ఉపాధి అవకాశాల పెంపు, ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, వ్యవసాయ అభివృద్ధి, సేవారంగ విస్తరణ మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలకు కీలకంగా పనిచేయాలని తెలిపారు. శిక్షణలో జి.డి.డి.పి., జి.ఎం.డి.పి., డేటా సేకరణ, డేటా విశ్లేషణ, రంగాల వారీ అభివృద్ధి అవకాశాల గుర్తింపు, స్థానిక వనరుల వినియోగం, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్టాటిస్టికల్ ఆఫీసర్ వేంకటరామిరెడ్డి, సి.వి.ఏ.పి. బృందం మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ అమరావతి ఛాంపియన్‌షిప్-2026 పోటీలు

## జిల్లా స్థాయి పోటీల్లో 150 మంది క్రీడాకారుల ప్రతిభకు పరీక్ష

## ఆత్మకూరు కేవీకే స్టేడియంలో కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులకు కోచింగ్ క్యాంప్

**నంద్యాల, ఆగస్టు 11 (నంది పత్రిక):** హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అమరావతి స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026 జిల్లా స్థాయి పోటీలు నంద్యాలలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న ఈ పోటీలు మూడో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం బాలు ప్రత్యేక బాస్కెట్‌బాల్, యోగా, బాక్సింగ్ క్రీడాంశాల్లో పోటీలు జరిగాయి. నంద్యాల ఏడు నియోజకవర్గాల స్థాయిలో ఇప్పటికే ఎంపికైన సుమారు 150 మంది క్రీడాకారులు ఈ జిల్లా స్థాయి పోటీల్లో ఉన్నారు. ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు తదుపరి రాష్ట్ర స్థాయి పోటీల్లో నంద్యాల జిల్లాకు ప్రాధాన్యతనిస్తారు. క్రీడాకారులకు అల్పాహారం, భోజనం

పోటీలకు హాజరైన క్రీడాకారులకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా క్రీడ అధికారి అభివృద్ధి యం.ఎన్.వి. రాజు అధ్యక్షతన ఈ ఎంపిక పోటీలు కొనసాగుతున్నాయి. ఏడు నియోజకవర్గాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుల ఇన్‌చార్జ్‌లు, వివిధ క్రీడా సంఘాల అసోసియేషన్ సభ్యులు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కోచ్‌లు, పీడీలు, పీఈటీలు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

**నేడు బాలికల పోటీలు** ఆగస్టు 12న బాలికల విభాగం విలువిద్య (ఆర్చరీ), బాస్కెట్‌బాల్, చెస్, బాక్సింగ్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఆగస్టు 13న బ్యాడ్మింటన్, హాకీ, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, యోగా క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించబడ్డాయి.

**కేవీకే స్టేడియంలో కబడ్డీ, వాలీబాల్ కోచింగ్ క్యాంప్**

ఇదిలా ఉండగా ఆత్మకూరు పట్టణంలోని కేవీకే స్టేడియంలో అండర్-17, అండర్-23 విభాగంలో జిల్లా స్థాయిలో ఎంపికైన కమీ, వాలీబాల్ క్రీడాకారులకు ప్రత్యేక కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్న జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం.ఎన్.వి. రాజు తెలిపారు. ఆగస్టు 14వ తేదీ ఉదయం 10 గంటల లోపు కేవీకే స్టేడియంలో క్రీడాకారుల రిపోర్ట్ చేయాలని సూచించారు. ఆత్మకూరు కేవీకే స్టేడియం ఇన్‌చార్జ్ ఫసల్ మున్నా ఆధ్వర్యంలో ఈ శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులు ఈ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎం.ఎన్.వి. రాజు ఆకాంక్షించారు. క్యాంప్‌లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజనం, వసతి కల్పించడం జరిగింది. కోచింగ్ క్యాంప్‌కు సంబంధించిన వివరాల కోసం కేవీకే స్టేడియం ఇన్‌చార్జ్ ఫసల్ మున్నా 94410 60684 ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# బండి ఆత్మకూరులో మారని కళాశాల మైదానం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 11 :** బండి ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ని మైదానం వైఖరి లో ఏ మాత్రం మార్పు కనబడటం లేదు. కళాశాల మైదానంలో కంపచెట్లు విపరీతంగా పెరిగిపోయి అటవీ ప్రాంతాన్ని తలపిస్తూ ఉంది . కళాశాల మైదానం చెత్తాచెదారానికి నిలయంగా మారింది. కళాశాల మైదానం వైఖరి గురించి గతంలో పలుమార్లు నంది పత్రిక వెలుగు లోకి తేవడం జరిగింది. ఈ విషయంలో జిల్లా అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం విచారించదగ్గ విషయం. కళాశాల లో డెస్కుల విషయంలో కూడా వివాదం చెలరేగింది. ఈ విషయంపై జిల్లా డిఐఇ ఓ జూలై ఒకటిన కళాశాలను సందర్శించారు. అదేదో ప్రిన్సిపాల్ సిబ్బంది మధ్య వివాదం ఉన్నట్లుగా తేల్చి సర్దుకుపోవాలని సూచించారు. కళాశాల మైదానం విషయంలో దృష్టి పెట్టాలని కూడా ప్రిన్సిపాల్ కు జిల్లా అధికారి సూచించడం జరిగింది. జిల్లా అధికారి చెప్పినప్పటికీ కళాశాల జంగిల్ క్లియరెన్స్ విషయంలో మాత్రం కళాశాల ప్రిన్సిపల్ శ్రద్ధ వహించడం లేదు. క్రీడామైదానం లేక విద్యార్థిని విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. జంగిల్ క్లియరెన్స్ కోసం గ్రామంలోని నాయకుల వద్దకు వెళ్లి ప్రిన్సిపల్ ప్రాధేయ పడుతూ ఉండడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది.



# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





### డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి
### ప్యాపిలి మండలంలో వైభవంగా 'ఇంటింటికీ తెలుగుదేశం'
### మామిళ్లపల్లె, రాంపురం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన
### సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను ఇంటింటికీ వివరించిన ఎమ్మెల్యే కోట్ల

**నందిపత్రిక – ప్యాపిలి** ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజానుకూల పాలన అందిస్తుందని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "2 ఏళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా డోన్ నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ లతో కలిసి 16వ రోజు ప్యాపిలి మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని మామిళ్లపల్లె, రాంపురం, రాచవాండ్లపల్లె, జక్కశానికుంట్ల, నల్లమేకలపల్లె గ్రామాలలో ఎమ్మెల్యే కోట్ల ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ప్రజలను పలకరించారు. ప్రతీ కుటుంబం వద్దకు వెళ్లి వారి పక్షాన ఉంటూ వారి సమస్యలను, క్షేత్రస్థాయి ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని వృద్ధులు, మహిళలు, రైతులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

**అభివృద్ధి – సంక్షేమమే మా ప్రాధాన్యత:**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రోడ్ల నిర్మాణం మరియు సాగునీటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఏవైనా పెండింగ్ సమస్యలు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రాధాన్యతా క్రమంలో తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, సీమ సుధాకర్ రెడ్డి, సుదర్శన్,కాజాపీర్, నేరేడుచర్ల వెంకటేష్,ఆర్ఇ నాగరాజు, బట్ట సత్యం, రవి,రాజశేఖర్,భాస్కర్ నాయుడు,బాల నరసింహులు, నాగేశ్వరరావు,ప్రసాద్, రాంపురం నాగేశ్వరరావు, మామిళ్లపల్లె శ్రీనివాసులు,మోహన్, గోపాల్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి, జయరాముడు, మహేష్, దేవేంద్ర,ఆదిరెడ్డి, దామోదర్ నాయుడు,కెసీ మద్దిలేటి పాల్గొన్నారు.





# సమస్యలేకుండా చేసుకోవాలి

### -వివాదాస్పద అరుగు స్థలం పరిశీలించిన డీడీఓ అన్వరాబేగం



**కొత్తపల్లి – నంది పత్రిక :** ప్రజలు ఎటువంటి గొడవలు, ఘర్షణలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని డివిజనల్ డెలవప్మేంట్ అధికారి అన్వరాబేగం సూచించారు. మంగళవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో వివాదాస్పదంగా ఉన్న అరుగు స్థలంను పరిశీలించారు. ముందుగా అరుగు స్థలంలో తలెత్తిన సమస్యను తెలుసుకున్నారు. అదేవిధంగా కంప్లెయింట్ దారులతో మాట్లాడారు. అధికారులు వివాదాస్పద స్థలాన్ని కొలతలు వేసి ఎవరికి ఎంత స్థలం ఉంది. అరుగు ఎంతస్థలం ఉందని నిజనిర్ధారణ చేశారన్నారు. అయితే అరుగు సమస్యపై కోర్టులో కేసు ఇంకా పూర్తికాలేదని, లోకా యుక్తాద్వారా ఈ సమస్యను పరిష్కరించుకొనేందుకు అవకాశం ఉందన్నారు. ఇందుకోసం వచ్చేనెలలో ఈ సమస్యపై కోర్టు వాయిదా ఉందని ఇరువర్గాలు అయిన నెత్తికొప్పుల బాలసుందరం, పేరుమాళ్ళ సత్యరాజులు వాయిదాకు హాజరు అయి సమస్య లేకుండా రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని వారి తెలియజేశామని చెప్పారు. ఆమె వెంట డీప్యూటీ ఎంపీడీఓ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి అరుణబాయి తదితరులు ఉన్నారు.

# బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం

### డివిజనల్ డెవలప్మేంట్ ఆఫీసర్ అన్వరాబేగం




**కొత్తపల్లి – నంది పత్రిక :** అందరం కలసికట్టుగా బహిరంగ మల విసర్జన సమస్యలపై అవగాహన కల్పించి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం అని ఆత్మకూరు డివిజనల్ డెవలప్మేంట్ ఆఫీసర్ అన్వరాబేగం సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ భవనం నందు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్వహణ, సుస్థిరతపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ దాసరి మేరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ద్వారా భూమి లేనివారు, వలస కార్మికులు, రద్దీ ప్రాంతాల్లో పారిశుధ్యం అందించడానికి ఇదోక కీలక సాధనం అన్నారు. 100 శాతం బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలను చేయడం, మహిళల భద్రత, ఆత్మగౌరవాన్ని పెంచడం. పర్యావరణ పరిరక్షణ(భూగర్భజలాలు కలుషితం కాకుండా చూడడం) జరుగుతుందన్నారు. గ్రామంలోనే అందరికీ అందుబాటులో ఉండే ఉమ్మడి మరగుదొడ్ల సముదాయాలు ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు, బట్టలు ఉతుక్కునే వసతి, నిరంతరం నీటి సరఫరా, విద్యుత్ దివ్యాంగుల కోసం ర్యాంపు, వ్యాండ్ల్స్ సదుపాయలు కల్పించనున్నట్లు ప్రజలకు ప్రతి ఒక్కరు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు వాటిని వినియోగించుకొనే విధంగా వారికి వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో డీప్యూటీ ఎంపీడీఓలు సుబ్బారావు, కె.పీ.ఆర్.శర్మ ఉన్నారు.

# రీ-సర్వే ఆన్‌లైన్ రికార్డుల్లో అక్రమాలు

### 75 సెంట్ల భూమి గల్లంతుపై జాయింట్ కలెక్టర్‌కు, సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ (జిల్లా సర్వేయర్)కు ఫిర్యాదు
### బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మూలగాజ రమేష్ రెడ్డి డిమాండ్

**కర్నూలు /వెల్దుర్తి ఆగస్టు 10 ( నంది పత్రిక ) :** శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష (రీ-సర్వే) ప్రక్రియలో భాగంగా అధికారులు చేసిన తీవ్రమైన నిర్లక్ష్యం వల్ల తాను రికార్డుల పరంగా 75 సెంట్ల భూమిని నష్టపోయానని, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుక్కాపురం గ్రామానికి చెందిన రైతు మూలగాజ రమేష్ రెడ్డి కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ ని, సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ (జిల్లా సర్వేయర్) ను కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు.

**ఘటన వివరాలు..** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం, 



బుక్కాపురం గ్రామంలోని సర్వే నంబర్ 194 లో రైతు మూలగాజ రమేష్ రెడ్డి (తండ్రి సుబ్బారెడ్డి) కు పాత రికార్డుల ప్రకారం 2.79 ఎకరాల భూమి ఉంది. రీ-సర్వే ప్రారంభానికి ముందు రెవెన్యూ శాఖ ఇచ్చిన నోటీసులో కూడా ఇదే విస్తీర్ణం పేర్కొన్నారు. అనంతరం రీ-సర్వే బృందం క్షేత్రస్థాయిలో కొలతలు జరిపి ఇచ్చిన సర్వే రిపోర్టులో భూమి విస్తీర్ణం 2.80 ఎకరాలు ఉన్నట్లు ధ్రువీకరించారు.

**ఆన్‌లైన్ ఎంట్రీలో తీవ్ర హెచ్చుతగ్గులు..** క్షేత్రస్థాయిలో 2.80 ఎకరాల భూమి స్పష్టంగా ఉన్నప్పటికీ, వివరాలను ఆన్‌లైన్ రికార్డుల్లో (వెబ్‌ల్యాండ్/అడంగల్) నమోదు చేసే సమయంలో విలేజ్ సర్వేయర్ శోభా రాణి, వీఆర్వో యల్లక్రిష్ణ, మరియు రీ-సర్వే డీటీ రామలక్ష్మి లు తీవ్రమైన అలసత్వంతో వ్యవహరించారని బాధితుడు ఆరోపించారు. ఆన్‌లైన్‌లో నా భూమిని కేవలం 2.04 ఎకరాలుగా మాత్రమే నమోదు చేశారని, దీనివల్ల రికార్డుల పరంగా 0.75 ఎకరాల (75 సెంట్లు) భూమి గల్లంతైందని ఆవేదన వ్యక్తం చేశారు.

**శాఖాపరమైన చర్యలు తీసుకోండి..** క్షేత్రస్థాయి రిపోర్టులను పక్కనబెట్టి ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో అక్రమాలకు పాల్పడిన విలేజ్ సర్వేయర్ శోభా రాణి, వీఆర్వో యల్లక్రిష్ణ, రీ-సర్వే డీటీ రామలక్ష్మి లపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే పాత రికార్డులు, రీ-సర్వే రిపోర్టు ఆధారంగా ఆన్‌లైన్ రికార్డుల్లో తన భూమి విస్తీర్ణాన్ని 2.80 ఎకరాలుగా సరిచేసి, సవరించిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని మంజూరు చేసి న్యాయం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను, సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ (జిల్లా సర్వేయర్)ను వేడుకున్నారు.

# కూటమి పాలనలోనే పేదల సంక్షేమం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 11:** పేద ప్రజలు, బడుగు వర్గాల సంక్షేమం ప్రభుత్వం పాలనలోనే జరుగుతూ ఉందని బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఏ కోడూరు క్లస్టర్ ఇంచార్జి నల్ల నాగేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం యువ నాయకుడు వడ్డు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏ కోడూరు గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత రెండు సంవత్సరాల లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. అభివృద్ధి సంక్షేమం, పేదలకు సహాయం, సూపర్ సిక్స్, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ, శ్రీ శక్తి, ఉచిత సిలిండర్లు ఓటమి ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు అందివ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పెంపు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజలు ప్రమాదాలకు గురై ఆర్థిక ఇబ్బందులు గురైన నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఎంతో మంది పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి రాబోవు రోజులలో మరోసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా మద్దతు తెలిపి ప్రజలు ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ సుబ్రహ్మణ్యం, చంద్ర, గోపి తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్వాడీలకు మూడు రోజులు శిక్షణ తరగతులు.

**బేతంచెర్ల ఆగస్టు 11 ( నంది పత్రిక ).** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లకు డెవలప్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ఏపీ, ఆధ్వర్యంలో బేతంచర్ల పట్టణంలోని కర్నూలు



రోడ్డులో గల జడ్పీహెచ్ఎస్ మెయిన్ స్కూల్ నందు, ఎఫ్ ఎల్ ఎన్ ( ఫౌండేషనల్ లెటర్ సి అండ్ నిమరసి ) ఆధ్వర్యంలో, ఈనెల 11 12 13 తేదీలలో అంగన్వాడి సూపర్వైజర్ రాధమ్మ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగు తున్నాయి మొదటి రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ సోమశేఖర్, ట్రైనర్ వెంకటేష్ నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐసిడిఎస్ విధి నిర్వహణలో ఉన్నటువంటి అంగన్వాడి టీచర్లు,3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాలు లోపు పిల్లలకు, మంచి విద్యా బోధనతో పాటు, పౌష్టికరమైన ఆహారం అందించడమే గాకుండా, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికరమైన ఆహారం అందించి ఆరోగ్య సూత్రాలు పాటించడానికి సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయంలో అంగన్వాడీ టీచర్లు సేవలు మరింత దృఢ పరచడానికి, ఈ శిక్షణా తరగతులు ఎంతో దోహద పడతాయని వారు తెలిపారు. ఈ శిక్క్షణ తరగతులు పూర్తి చేసుకున్న అనంతరం ఇక్కడ ఇచ్చిన ట్రైనింగ్, పట్టణం మరియు గ్రామాలలో సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి టీచర్లు షేబా,ఎస్ గుల్జార్ బి,నాగలక్ష్మి,అంజలి, రాధాదేవి,సంతోష,శ్రీదేవి, రమణమ్మ,కళావతి, విజయలక్ష్మి, మధురవాణి, రాధమ్మ, ఆదిలక్ష్మి,రామ తులసి, లక్ష్మీదేవి, మేరీ రాజేశ్వరి, రమాదేవి,నారాయణమ్మ, సరస్వతి,పద్మావతి, శివలక్ష్మి, మాణిక్య వీణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ప్రారంభం..



**చాగలమర్రి ఆగస్టు11 నంది పత్రిక** రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడి టీచర్లకు ఐ సి డి ఎస్ నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శేషశైనా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య, సూపర్వైజర్ సుశీల పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈసీసీ జాతీయ విద్యా విధానం, శిశు అభివృద్ధి, పౌష్టికాహారం, ఆరోగ్య విద్యపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి అంగన్వాడి టీచర్లు హాజరయ్యారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ పై శిక్షణ..



**చాగలమర్రి ఆగస్టు 11 నంది పత్రిక** పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, ఏవో రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు స్వచ్ఛభారత్ పై శిక్షణ ఇచ్చారు. సామూహిక మరుగుదొడ్ల ఉన్నట్లయితే వాటి నిర్వహణ పట్ల జాగ్రత్త కలిగి ఉండాలని సూచించారు. వృథా నీటిని గుంటలు తవ్వి వాటిలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గృహంలో వాడిన వృధా నీటిని కిచెన్ గార్డెన్ గా ఏర్పాటు చేసుకుని వృధా నీటిని వాటికి ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించినందుకు అవగాహన కల్పించాలన్నారు.

# మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన స్టేట్ కన్సల్టెంట్ కొండారెడ్డి





## డిఎంఓ చంద్రశేఖర రావు

**మిడుతూరు నంది పత్రిక ఆగస్టు 11:** ఇళ్ళ ముందర నీరు నిలువ ఉంటే రోగాలను తెచ్చుకున్నట్లేనని స్టేట్ కన్సల్టెంట్ ఎంటమాలజిస్ట్ కొండారెడ్డి, నంద్యాల జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు అన్నారు. మంగళవారం నందికొట్కూరు నియోజకవర్గంలోని మిడుతూరు మండలంలోని కడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగులుటి గ్రామాన్ని అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇళ్ల ముందర వర్షపు నీళ్ళు నిల్వ ఉంచుకోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది అవకాశము ఉంటుందని అన్నారు. స్వల్ప కాలంలోనే నిల్వ ఉన్న ప్రాంతంలో దోమలు పుట్టుకొచ్చి, ప్రజలపై దాడి చేసి వ్యాధుల బారిన పడేస్తాయని అన్నారు. ఈ విషయంపై ప్రజలు అప్రమతమై ఇళ్ల ముందర నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గచ్చులు, టైర్లు, కొబ్బరి చిప్పలలో కూడా నీరు నిల్వ ఉన్న కారణంగా దోమలు ప్రబ లే ప్రమాదం ఉందని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు ఎప్పటికప్పుడు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. గచ్చులను పరిశీలించి, ఆ ప్రాంతాలలో అభేట్ ద్రావణాన్ని చల్లించారు. మలేరియా సిబ్బంది గ్రామంలో దోమల మందు పిచికారి చేసే విధానాన్ని కొండారెడ్డి చంద్రశేఖర రావులు పరిశీలించారు. తర్వాత కడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు పరిశీలించారు. రక్త పరీక్షల నమూనాలను అధికారులు ఇద్దరు స్వయంగా పరిశీలించారు.

ప్రజలు వ్యాధుల బారిన పడినప్పుడు సిబ్బంది సత్వరమే స్పందించి వైద్య సేవలు అందించడంలో సహకరించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, కడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజు, సిహెచ్ఓ సురేష్,ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు ఉన్నారు.

# నంద్యాలలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై రెండు నెలల విస్తృత అవగాహన ప్రచార కార్యక్రమం ప్రారంభం





## పోస్టర్లు, బుక్‌లెట్ ను ఆవిష్కరించిన రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 11 ( నంది పత్రిక )** నంద్యాలలోని మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో, నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ ఆర్. వెంకటరమణ గారి ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై విస్తృత అవగాహన మరియు ప్రచార కార్యక్రమం – 2026–27 కు సంబంధించిన పోస్టర్లను మరియు ప్రత్యేక బుక్‌లెట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 2030 నాటికి ఎయిడ్స్‌ను ప్రజారోగ్యానికి సవాలుగా లేకుండా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. సమాజంలో హెచ్.ఐ.వి పై ఉన్న అపోహలను తొలగించి, అవగాహన పెంపొందించడం, సకాలంలో పరీక్షలు మరియు ఉచిత వైద్య సేవలు అందించడమే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు .

**రెండు నెలల ప్రచార ఉద్యమం:** నాకో (ఎన్ఎసిఓ) మరియు అప్సాక్స్ (ఏపీఎస్ఏసిఎస్) మార్గదర్శకాల ప్రకారం, ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు (రెండు నెలల పాటు) జిల్లా వ్యాప్తంగా ఈ విస్తృత ప్రచార కార్యక్రమం (ఐఇసీ– 3వ విడత) నిర్వహించబడుతుందని. భారతదేశంలో సుమారు 25.44 లక్షల మంది, ఏపీలో సుమారు 3,18,956 మంది హెచ్.ఐ.వి బాధిత వ్యక్తులు (పిఎల్.హెచ్ఐవి) ఉన్నారని . ఏపీలో ఇప్పటికే 2.79 లక్షల మందికి పైగా వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స అందుతోందని . మిగిలిన వారిని కూడా ముందస్తుగా గుర్తించి ఆర్టీ (ఏఆర్.టి) సెంటర్ల ద్వారా ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం అన్నారు. హెచ్.ఐ.వి సోకిన వారిని 95% నిర్ధారించడం, అందులో 95% మందికి చికిత్స అందించడం, 95% మందిలో వైరస్‌ను అదుపులోకి తీసుకురావడం ఈ ప్రచార ముఖ్య లక్ష్యం అన్నారు

**ప్రచారంలో ప్రాధాన్యత అంశాలు:** హెచ్.ఐ.వి వ్యాప్తి మార్గాలు, నివారణ ఉపాయాలు మరియు లైంగిక సంబంధ వ్యాధుల (ఎస్.టి.ఐ.ఎస్) పై అవగాహన. గర్భిణీ స్త్రీలలో ముందస్తు పరీక్షలు నిర్వహించి, తల్లి నుండి శిశువుకు వ్యాధి సంక్రమించకుండా నిరోధించడం. హెచ్.ఐ.వి బారిన పడిన వారిపై సమాజంలో అపహాస్యం, వివక్షను రూపుమాపడం. ఉచిత సహాయం మరియు సమాచారం కోసం జాతీయ టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 1097 వినియోగాన్ని ప్రోత్సహించడం. రెండు నెలల (8 వారాలు) పాటు వారానికి ఒక ప్రత్యేక అంశంపై సమగ్ర అవగాహన సదస్సులు, అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించడం. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఆర్. వెంకటరమణ, జిల్లా హెచ్ఐవి, టీబీ అధికారి డాక్టర్ శారదా బాయ్, మెడికల్ ఆఫీసర్ తేజస్విని, డాక్టర్ నిఖిల్ తేజ, రాజ్యలక్ష్మి, కౌన్సిలర్సు మరియు ఎయిడ్స్ కంట్రోల్ విభాగాధికారులు, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం నిండినా నీరివ్వలేమని నంద్యాల కలెక్టర్ ప్రకటన అవగాహనారాహిత్యమే.

**కలెక్టర్ మాటే ప్రభుత్వం మాటా?...**

**దీనిపై ప్రభుత్వం ప్రకటన చేయాలి.**

**దీనిపై వైఎస్సార్ కడప,కర్నూలు జిల్లాల అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి.**

**వైఎస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ద్వజం.**

**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగస్టు 11** శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయిలో నిండినా కె.సి. కాలువ క్రింద పంటలకు నీరు ఇచ్చేదే లేదని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడడం అవగాహనారాహిత్యమేనని వైఎస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు.కడప నగరం లోని వైఎస్సార్ సిపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా మంగళవారం ఉదయం 11 గంటలకు 878.701 అడుగులు,181.446 టీ.ఎం.సీల నీరుందని ఆయన తెలిపారు.ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుంచి కల్వకుర్తి లిఫ్ట్ ద్వారా తెలంగాణకు,మల్లేల లిఫ్ట్ ద్వారా హంద్రీనీవాకు,విద్యుత్ ఉత్పత్తితో నాగార్జున సాగర్ కు నీరు ఇస్తున్నప్పుడు,800 అడుగుల నుండే నీరు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ ముచ్చుమర్రి లిఫ్ట్ ద్వారా కె.సి. కెనాల్ కు ఎందుకు నీరు ఇవ్వడం లేదో?ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఇంకా వరద కాలం పూర్తి కాలేదని,పైనుండి నీరు వస్తుందని ఈ సమయం లో కె.సి.కాలువ క్రింది ఆయకట్టుకు నీరివ్వలేమని నంద్యాల కలెక్టర్ ఎవరి సలహాతో చెప్పారని ఆయన నిలదీశారు.తుంగభద్ర జలాశయంలో 85 టి.ఎం.సీల నీరు చేరిందని అందులోంచి ఆంధ్రప్రదేశ్ వాట నీటితో... గండికోట జలాశయంలో ప్రస్తుతం 15టి.ఎం.సి ల నీరుందని,దాని కింద ఆయకట్టు అభివృద్ధి,పంటకాలువలు పూర్తి కానందున అందులోంచి కూడా నీరు తీసుకుని కె.సి.కెనాల్ కు నీరివ్వచ్చని కూడా ఆయన సూచించారు.ఇలాంటి ప్రత్యామ్నాయ మార్గాలను చూడకుండా,ఆలోచించకుండా, తెలుసుకోకుండా నంద్యాల కలెక్టర్ చేసిన ఖరాఖండి ప్రకటన వాస్తవ పరిస్థితులకు కడు దూరంగా ఉందని ఆయన ఆవేదన చెందారు.శ్రీశైలం జలాశయంలోకి వచ్చే నీటికంటె వివిద పథకాలకు, విద్యుత్ కు తీసికునే నీరు ఎక్కువగా ఔట్ ఫ్లో ఉండడంతో రోజురోజుకు శ్రీశైలం నీరు తగ్గిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. శ్రీశైలం జలాశయంలో 2012 వ సంవత్సరంలో 868 అడుగుల మేర నీరు ఉన్నపుడే కె. సి. కెనాల్ క్రింద ఇరుగారు పైర్లకు నీరిచ్చిన పరిస్థితులను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.నంద్యాల కలెక్టర్ మాటే ప్రభుత్వం మాటనా?లేదా?అనే విషయంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దీనిపై నంద్యాల జిల్లా వైఎస్సార్ సీపీ మాజీ శాసన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి మాత్రమే కె.సి. కెనాల్ ఆయకట్టుకు నీరివ్వకపోతే వెలుగోడు,బనకచర్ల రిజర్వాయర్ల గేట్లు ఎత్తి సాగునీరు విడుదల చేసుకుంటామని హెచ్చరించారన్నారు.కానీ వైఎస్ఆర్ కడప, కర్నూలు జిల్లాల టీ. డి.పి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతి నిధులు ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తెచ్చి ... తక్షణం నీటిని విడుదల చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.లేకుంటే రైతాంగ ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ప్రతిపక్షాలను అయినదానికి,కానిదానికి విమర్శలు చేసే కూటమి నేతలు ఎక్కడ? అని రైతాంగశీ ప్రశ్నిస్తోందని ... వారికి తక్షణం జవాబు ఇవ్వాలని రెడ్యం విజ్ఞప్తి చేశారు.




# అన్నా క్యాంటీన్లలో రుచికరమైన ఆహార పదార్థాలు అందించండి.

## కమిషనర్ (ఎఫ్.ఏ.సి ) శారదా దేవి .



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 11 నందిపత్రిక** నగరంలోని అన్నా క్యాంటీన్లలో పరిశుభ్రమైన, రుచికరమైన ఆహార పదార్థాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నగరంలోని స్విమ్స్ కూడలి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం తింటున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నా కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. అన్నం వృధా చేయకుండా తగినంత తీసుకోవాలని తెలిపారు. ఒక్కొక్కరు ఒక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రజల నుండి ఎటువంటి పిర్యాదులు అందకుండా జాగ్రత్తగా శుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. అన్నా కాంటీన్లలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

# రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి..

## ఏవో రంగ నేతాజీ



**చాగలమర్రి ఆగస్టు 11 నంది పత్రిక** ఎల్ నినో ప్రభావం వలన వర్షా బావ పరిస్థితులు ఏర్పడి సాగునీరు అందించే తెలుగు గంగా ప్రాజెక్టు సంబంధించిన ప్రధాన కాలువ క్రింద సాగునీరు అందించే అవకాశం లేదని ప్రభుత్వం తెలిపిందని ఏవో రంగ నేతాజీ తెలిపారు. మంగళవారం ఎంత గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఆర్తడి పంటలు సాగు చేయాలని సూచించారు. సాగు చేసిన వరి పంటకు తప్పనిసరిగా భీమా చేయించాలని కోరారు. నీటి ఎద్దడి ఏర్పడి దిగుబడి తగ్గితే బీమా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలన్నారు. అంట బీమా ఈనెల 15 వరకు ఉందని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అమ్మవారికి చీర సారే బోనాలు సమర్పించిన చైర్మన్ రేచర్ల నాగేంద్ర.



**శిరివెళ్ల (నంది పత్రిక):** సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అడవిలో నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి ప్రక్కన వెలసినటువంటి శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆషాడం మాసం శుభ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత చెంచులక్ష్మి లక్ష్మీదేవి అమ్మవార్లకు ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర ఈవో సాయి జయ చంద్రారెడ్డి చీర సారె బోనాలను భక్తిశ్రద్ధల మధ్య సమర్పించారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో ఆషాడ మాసం పూజలు అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా జరిగాయి. ఆషాడ మాసంలో అమ్మవారికి పూజలు నిర్వహించడం మొక్కులు తీర్చుకోవడం ద్వారా నర దృష్టి జాతక దోషాల నుండి విముక్తి పొందవచ్చని ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని అదృష్టం కలిసి వస్తుందని వేద పండితులు అర్చకులు తెలియజేశారు. ఆలయ చైర్మన్ రాచర్ల నాగేంద్ర కుటుంబ సమేతంగా హాజరై విశేషంగా పాల్గొన్నటువంటి మహిళలు భక్తుల సమక్షంలో ఆషాడం పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు ఆధ్యాత్మిక ఆరాధనతో ఊరేగింపుగా వెళ్లి దిగువన ఉన్న స్వాముల వారిని దర్శనం చేసుకుని ఎగువన ఉన్నటువంటి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలతో పాటు మొక్కులను తీర్చుకున్నారు. సమాజంలో శాంతిభద్రతలు చేకూరాలని పాడి పంటలు పుష్కలంగా పండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించేలా కాపాడాలని ఆది దేవతలైనటువంటి అమ్మవారిని వేడుకున్నట్లు ఆలయ చైర్మన్ నాగేంద్ర పేర్కొన్నారు.

# కాపర్ వైర్ దొంగల బీభత్సం

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 11:** కాపర్ వైర్ దొంగలు విజృంభిస్తున్నారు. యదేచ్ఛగా దొంగలు తమ చేతికి పని చెబుతున్నారు. కర్నూలు కడప కాల్వ వెంట రైతులు వేసుకున్న విద్యుత్ మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్లను అత్యంత సులువుగా దోచుకొని వెళుతున్నారు. ఖరీఫ్ సీజన్లో తమ పంట పొలాలను కాపాడుకునేందుకు రైతులు నానా కష్టాలు పడుతూ ఉండగా, రైతులను ఆర్థికంగా మరింత దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి బండి ఆత్మకూరుకు సంబంధించిన 50 మంది రైతులకు సంబంధించిన విద్యుత్తు వైర్లను ఎత్తుకొని వెళ్లడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట తమ పొలాలకు వెళ్లాలని భయభ్రాంతులకు గురి కావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని రైతులు అవుటాల నాగేశ్వర్రెడ్డి, గంగాధర్ రెడ్డి, అల్లా బకష్, వెంకటేశ్వర్లు రామచంద్ర, చాంద్ తదితర రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక కాపర్ వైర్ విలువ 15 వందల రూపాయల వరకు ఉంటుందని, కాపర్ దొంగలు దోపిడీకి పాల్పడుతూ ఉండటంతో, తాము ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. గతంలో పోలీసులు రాత్రి వేళ గస్తీ తిరుగుతూ ఉండేవారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు నేడు లేకపోవడంతో కాపర్ దొంగలు చెలరేగిపోతున్నారని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గత రెండు మూడు నెలల కాలం నుండి ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయని రైతులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించి కాపర్ దొంగల ఆట కట్టించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.



నంది పత్రిక



# మహానంది ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత గుండెపోటుతో అకాల మరణం

## కవిత మృతి తీరని లోటు : పీడీ లీలావతి




**మహానంది,ఆగస్టు 11 (నంది పత్రిక):–** మహానంది మండలం ఎం.తిమ్మాపురం గ్రామానికి చెందిన ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత (45) మంగళవారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్లో ఓ సమావేశం నిర్వహించేందుకు వెళ్లిన ఆమె, అక్కడి వారితో మాట్లాడుతుండగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి ఉద్యోగులు వెంటనే స్పందించి ఆమెను చికిత్స నిమిత్తం నంద్యాల లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ (ప్రాజెక్ట్ డైరెక్టర్) లీలావతి గారు కవిత భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మీఅనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.25,000 తక్షణ సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా పీడీ లీలావతి మాట్లాడుతూ.. సూపర్వైజర్ తోట కవిత అకాల మరణం ఐసీడీఎస్ విభాగానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పనిచేస్తూ ఆమె ప్రజా మన్ననలు పొందారని కొనియాడారు. బాధితురాలి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ చిరునవ్వుతో, కలుపుగోలుగా ఉండే కవిత మరణాన్ని తోటి ఉద్యోగులు, అధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు. పలువురు అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, రాజకీయ నాయకులు మరియు స్థానిక ప్రజలు కవిత పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

# నగర పంచాయితీ చైర్మన్ ఆదేశాలతో స్పందించిన అధికారులు.

**బేతంచెర్ల ఆగస్టు 11( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని నగర పంచాయతీ పార్కులో నెలకొన్న సమస్యలపై ఎట్టకేలకు అధికారులు స్పందించారు. పార్కులో దెబ్బ తిన్న ఊయలలను తొలగించి, కొత్త ఊయలలను ఏర్పాటు చేయడంతో పాటు, మహిళల కోసం నిర్మించిన మరుగుదొడ్లను సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు.గత నెల 28వ తేదీన బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి పార్కును సందర్శించి, అక్కడి సమస్యలను పరిశీలించారు. పార్కులో నెలకొన్న అసౌకర్యాలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించక పోతే తానే సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడతానని,నగర పంచాయతీ అధికారులను హెచ్చరించారు. చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి ఆదేశాలతో అధికారులు స్పందించి,పార్కులో అవసరమైన సౌకర్యాలను కల్పించారు. మంగళవారం చైర్మన్ చలం రెడ్డి, కౌన్సిల్ వార్డు సభ్యుడు ఇబ్రహీంతో కలిసి పార్కును సందర్శించి ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. సమస్యలను పరిష్కరించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.



# జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు



**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 11** తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం ఉదయం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఖాజీపేట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళి మోహన్ రెడ్డి, కే.సీ. కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ డీఎల్ శ్రీనివాసులరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ డీబీ కొండారెడ్డి, రావులపల్లి ఎంపీటీసీ కనపర్తి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతం, స్థానిక రాజకీయ పరిస్థితులు, మండలంలోని ప్రజా సమస్యలపై నాయకులు ఆయనకు వివరించినట్లు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# వరి పంటకు ఈనెల 15 లోపు బీమా తప్పనిసరి : ఏవో



**మహానంది,ఆగస్టు 11 (నంది పత్రిక):–** వరి పంటకు పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం మహానంది మండలంలోని గాజులపల్లె బసాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ...ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి పంటకు పంట బీమా చేయించుకోవడానికి చివరి తేదీ ఆగస్టు 15 అని తెలిపారు. వెంటనే బీమా చేయించుకోవాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్నినో ప్రభావం, సాగునీటి లభ్యతలో అనిశ్చితి కారణంగా పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉన్నందున, పంట బీమా రైతులకు ఆర్థిక భద్రత కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వరి పంటకు ఎకరాకు రూ.800 ప్రీమియం చెల్లించి పంట బీమా చేయించుకోవచ్చని రైతులకు వివరించారు.వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాల్లో రైతులకు పంట బీమాపై విస్తృతంగా అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి వరి రైతు పంట బీమా పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ ఉద్యాన అధికారి విశ్వద, రైతులు పాల్గొన్నారు.

# సోలార్ కంపెనీల నుండి రైతుల భూములను కాపాడాలి.

## సోలార్ కంపెనీల మోస పూరిత ఒప్పందాలపై సోలార్ బాధిత రైతుల రాష్ట్ర సదస్సులో పాల్గొనండి.

**బేతంచెర్ల ఆగస్టు 11 ( నంది పత్రిక ).** ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా,14/8/2026 శుక్రవారం నాడు ఉదయం 10 గంటలకు,అనంతపురం జిల్లా,గుత్తి పట్టణం లోని, పెద్ద షాదిఖానా ఫంక్షన్ హాలు నందు,సోలార్ కంపెనీల నుండి రైతుల భూములు కాపాడు కోవాలని, సోలార్ కంపెనీల మోస పూరిత ఒప్పందాలపై, సోలార్ బాధిత రైతులతో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతున్నది. ఈ సదస్సులో బాధిత రైతులందరూ పాల్గొన వలయునని, ఎపి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లంకా సుబ్బరాయుడు మంగళవారం బేతంచెర్ల మండలం ముద్ద వరం గ్రామ సోలార్ కంపెనీకి భూములు కోల్పోయిన రైతులతో సమావేశం నిర్వహించారు. సోలార్ కంపెనీలు రైతులతో కుదుర్చుకున్న దీర్ఘ కాలిక ఒప్పందాల వల్ల సుమారు 30 సంవత్సరాలు భూములపై రైతులు శాశ్వతంగా హక్కులు కోల్పోయే అవకాశం ఉన్నదనన్నారు. కనుక 5 సంవత్సరాలకు మించి లీజు ఒప్పందం వద్దు. ఇప్పటికీ రైతులతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని తెలిపే, ఇలాంటి అనేక అంశాలు రైతులకు నష్టం కలిగించే విధానాలు,సోలార్ కంపెనీలకు లాభాలు కలిగించే షరతులను ప్రభుత్వం జోక్యం చేసుకొని,దీర్ఘ ఒప్పందాలను రద్దు చేయాలనే,అనేక అంశాలపై,ఈ సదస్సు నిర్వహించడం జరుగుతున్నదని, బేతంచెర్ల మండలం ముద్దవరం గ్రామ సోలార్ కంపెనీకి భూములిచ్చిన రైతులతో,ఎపి.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లంకా సుబ్బరాయుడు, రైతు నాయకులు సంజీవ నాయుడు, ఎం.మధు శేఖర్ లు మాట్లాడారు.రాష్ట్ర సదస్సుకుసంభందించిన కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.స్వామి గోవిందు, బాల గోవిందు,వెంకటేశ్వర్లు,శివశంకర్, నాగ మద్దయ్య వై.సుబ్బయ్య,రాధయ్య రామ సుబ్బయ్య,రామమూర్తి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# మహానందిలో వసతి గదుల నిర్మాణానికి భక్తులు విరాళాలు



**మహానంది,ఆగస్టు 11 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వర సదనం వసతి గదుల నిర్మాణానికి ఇరువురు విరాళం అందజేసినట్లు ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ కు చెందిన బి.సుబ్రహ్మణ్యం, సంధ్యారాణి దంపతులు రూ. ఒక సూట్ నిర్మాణానికి రూ. 15 లక్షల చెక్కును అందజేశారన్నారు. అలాగే మరో దాత హైదరాబాద్ కూకట్ పల్లికి చెందిన సన్నిధి సురేష్ బాబు, లతాశ్రీ దంపతులు వసతి గది నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు ముందస్తుగా మొదటి విడతలో రూ. 2.5 లక్షలు అందజేశారు అన్నారు.దాతలను ఈవో శేష వస్త్రాలతో సత్కరించగా, అర్చకులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, ఉప ప్రధాన అర్చకులు శివ శంకరయ్య శర్మ, ముఖ్య అర్చకులు మాణిక్య శర్మ, అర్చకులు మణికంఠ శర్మ లు పాల్గొన్నారు.




# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

## -నేత్ర వైద్య అధికారి పి.శ్రీకృష్ణ దేవరాయలు

## బాలాయ పల్లెలో "స్కూల్ ఐ స్క్రీనింగ్" కార్యక్రమం



**కాశినాయన, ఆగస్టు 11 (నంది పత్రిక)** :కాశినాయన మండలం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, బాలాయపల్లె నందు మంగళవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసీం వల్లి ఆధ్వర్యంలో ప్రముఖ నేత్ర వైద్య అధికారి పి.కృష్ణదేవరాయలు, ఏ.ఎన్. ఎమ్ లలితకుమారి, ఆశా కార్యకర్త కె.మేరీ హేమలత లు విద్యార్థులందరికీ కళ్ళను పరిశీలించి, కళ్ళ ఆరోగ్యం గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు,కంటి ఆరోగ్యం కోసం తీసుకోవలసిన పోషక విలువలు కలిగిన ఆహారం గురించి తెలియజేయడం జరిగింది. పిల్లలు సెల్ ఫోన్, టి.వి లకు దూరంగా ఉండాలన్నారు. కళ్ళ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఎప్పటి కప్పుడూ కళ్ళను కాపాడు కుంటూ తమ ఆరోగ్య కరమైన జీవితానికి బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసీం వల్లి మాట్లాడుతూ... వ్యాధి లేని శరీరమే మనిషికి తరగని ఆస్తి అని, దేహం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. పండ్లు, ఆకు కూరలు బాగా వాడాలాన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా బాల నాగమ్మ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ వారి పుట్టిన రోజు వేడుకలు.



**బేతంచెర్ల ఆగస్టు 11( నందిపత్రిక ).** శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి మాత పుట్టిన రోజు ( అమ్మవారిపుట్టినరోజు )సందర్భంగా, 12/8/2026 బుధవారం ఉదయం ఏడు (7) గంటలకు శ్రీ చౌడేశ్వరి అమ్మ వారికి అభిషేకము,ప్రత్యేక అలంకరణ, మహా మంగళహారతి కార్యక్రమము జరుగును, సాయంకాలము నాలుగు (4) గంటల నుండి అమ్మవారి రథోత్సవము బేతంచెర్ల పట్టణము కొత్త బస్టాండ్ మీదుగా పుర వీధుల గుండా రథోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగును,బుధవారం రాత్రి 8 గంటల నుండి బేతంచెర్ల గ్రామం శ్రీ సీతారామాంజనేయ భజన బృందం వారిచే,భజన కార్యక్రమము నిర్వహించ బడును, బుధవారం ఉదయము మరియు రాత్రి అల్పాహారము ఉండును, పై కార్యక్రమంలో భక్తులందరూ విరివిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం, బేతంచెర్ల కమిటీ వారు మంగళవారం ప్రకటన ద్వారా తెలియ జేశారు.

# బాధిత కుటుంబానికి ఎంపీటీసీ కలువకూరి రమణ భరోసా

## యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడిన మున్నా కుటుంబానికి ఆర్థిక సాయం



**పోరుమామిళ్ల, ఆగస్టు 11: (నంది పత్రిక)** వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం పంచాయతీ ఎస్టీ కాలనీలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి లేవలేని స్థితిలో ఉన్న మున్నా కుటుంబాన్ని ఎంపీటీసీ కలువకూరి రమణ పరామర్శించారు.మున్నా ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న రమణ.. వారికి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు.మున్నా త్వరగా కోలుకుని గతంలో మాదిరిగా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కలువకూరి రమణ ఆకాంక్షించారు. ఈ ప్రమాదానికి కారణమైన వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకునేలా పోరాడి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రమాదం అనంతరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడంతో పాటు న్యాయం కోసం అండగా నిలిచిన ఎంపీటీసీ కలువకూరి రమణకు కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మమ్మ అవ్వ ఏరియా లో మౌలిక వసతులు కల్పించాలి

**మంత్రాలయం. ఆగస్ట్ 11 . (నంది పత్రిక ):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈనెల 6 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రలో భాగంగా మంత్రాలయం పట్టణం రామచంద్ర నగర్ లక్ష్మమ్మ అవ్వ ఏరియా ప్రాంతంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయకులు పాల్గొని ప్రజల సమస్యల కొరకు పాదయాత్రలు చేపట్టి స్థానికంగా ఉన్నటువంటి మంత్రాలయం పట్టణ కేంద్రంలో రామచంద్ర నగర్ లక్ష్మమ్మ అవ్వ ఏరియా ప్రాంతం ఏర్పడి గత 25 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు వీధులలో మౌలిక వసతులు అయినా సీసీ రోడ్లు, త్రాగునీటి సదుపాయము, వీధి కరెంటు స్తంభాలు, వీధి లైట్లు లేక ఏరియా ప్రాంతపు ప్రజలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు, ప్రస్తుత వర్షాకాలంలో చినుకు పడితే చిత్తడి అన్నట్లుగా కాలినడకన వెళ్లడానికి కూడా ఎటువంటి చిన్న ఆస్కారం కూడా లేకుండా ఉన్న పరిస్థితినీ అక్కడ ప్రజలు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము సంబంధిత అధికారులను ఈ విషయంపై తీవ్రంగా ఖండిస్తున్నాము.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిష్కార చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా మంత్రాలయం ప్రాంతం నుండి ఇబ్రహీంపురం పొలాల పాత్ర రాస్తా వైపు నల్ల వంక పై రైతులు పంట పొలాల కు వెళ్లి రావడానికి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అర్జీలు సమర్పించిన ఎటువంటి చర్యలు తీసుకోలేనప్పటికిని ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము అక్కడ సంబంధిత అధికారులు తక్షణమే వంతెన నిర్మాణాన్ని చేపట్టి రైతులకు, సహకరించాలని డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం. రాజు, సహాయ కార్యదర్శులు మణికంఠ కేశవులు, రవిచంద్ర, మెహబూబ్, పాల్గొన్నారు.



# కడప ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్-ప్రజా సమస్యలు విన్న ఎమ్మెల్యే మాధవి..



**నంది ప్రతినిధి, ఆగస్టు 11, కడప జిల్లా..** కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి మరియు టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నియోజకవర్గంలోని ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు పెన్షన్లు రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు డ్రైనేజీ మరియు తగునీటి సమస్యలతో పాటు పలు వ్యక్తిగత స్థానిక సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవి, సమ్మతిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ మొదటి ప్రాధాన్యత అని క్యాంపు కార్యాలయం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు, మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# పేద ప్రజలపై భారం తగ్గించడమే ప్రభుత్వ ధ్యేయం





## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## మాటల్లో కాదు చేతుల్లో సంక్షేమం

## చూపడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 11 నంది పత్రిక** బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న ధరల నుంచి సామాన్య పేద ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ఏపీ కూటమి ప్రభుత్వం రాయితీ బియ్యం విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రాయితీ బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర సరుకుల భారాన్ని తగ్గించే దిశగా మరో కీలక నిర్ణయం కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. పేదవాడి కడుపు నింపే కార్యక్రమంలో భాగంగా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆగస్టు ఒకటి నుంచి ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. స్టీమ్ బియ్యం కిలో 52, రా బియ్యం కిలో 50 రూపాయలకే దొరుకుతాయి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్లలో బియ్యం కౌంటర్లు, 500 రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి ప్రజలకు నేరుగా అదేవిధంగా చర్యలు తీసుకున్నారన్నారు. రైతులకు మేలు చేయడంతో పాటు వినియోగదారులపై అధిక ధరలు తగ్గించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి , సివిల్ సప్లై అధికారి ప్రసాదు, వ్యవసాయ మార్కెట్ యార్డు సెక్రటరీ సురేష్ టిడిపి నాయకుడు హరిచంద్ర రెడ్డి ,రైస్ మిల్ ఓనర్లు దేవి శెట్టిచంద్రుడు మాలపాటి రాంగోపాల్ సుబ్రహ్మణ్యం ఆగ్రోస్ ప్రవీణ్ డీలర్లు చరణ్ టిడిపి నాయకులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 22 ఏ జాబితా నుండి 434 అర్జీలు ఉండగా 167 అర్జీలు పరిష్కరించాం

## జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి



**ఏలూరు బ్యూరో చీఫ్, ఆగష్టు, 11 నంది పత్రిక** జిల్లాలో గత నెలరోజులలో 22ఏ జాబితా నుండి తొలగింపునకు 434 అర్జీలు అందగా 167 అర్జీలు పరిష్కరించామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్ కి చెప్పారు. 22ఏ భూ సమస్యల పరిష్కారం,రీసర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రెవిన్యూ వన్, పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయం నుండి మంగళవారం రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి తో కలిసి సిఎస్ సాయిప్రసాద్ రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ సాయిప్రసాద్ మాట్లాడుతూ 22ఏ జాబితా నుండి తొలగింపునకు అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలమేరకు ఉన్న దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను కారణాలను అర్జీదారులకు తెలియజేస్తూ తిప్పిపంపాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఆగష్టు నెలలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని నూరుశాతం పూర్తిచేయాలన్నారు. రైతుల ఈకెవైసి పూర్తిచేసి, రైతుల పేర్లు, భూమి విస్తీర్ణం, సర్వే నెంబర్, తదితర వివరాలను పరిశీలించి తప్పులు లేకుండా తదుపరి నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాల ముద్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లాలో చేపట్టిన చర్యలు గురించి సిఎస్ సాయిప్రసాద్ కి వివరించారు. 22ఏ జాబితా నుండి తొలగింపునకు 434 అర్జీలు అందగా 167 అర్జీలు పరిష్కరించామని నిబంధనల మేరకు లేని 153 అర్జీలను తిరస్కరించామని, మిగిలిన పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆగష్టు నెలలో జిల్లాలో 26 గ్రామాలలకు సంబంధించి 13 వేల 668 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ లక్ష్యానికిగాను 13 వేల 666 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా గత రెండు నెలలో 1673 అర్జీలు అందగా, 1672 అర్జీలు పరిష్కరించామని కలెక్టర్ సిఎస్ కి తెలియజేసారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ ఏమి. శ్రీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

# 2047 వికసిత్ భారత్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరి ఆలోచనలు, సూచనలు అందజేసి భాగస్వాములు కావాలి

## ప్రతి ఒక్కరూ నేను అనే కార్యక్రమం ద్వారా సంక్షిప్తంగా కొద్ది సెకన్ల వీడియోలో పొందుపరిచి అప్లోడ్ చెయ్యాలి

## నేను అనే కార్యక్రమాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా జాతిస్ఫూర్తితో లక్ష్యాలను అధిగమించాలి

## జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి..



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 11 నంది పత్రిక** 2047 వికసిత్ భారత్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరి ఆలోచనలు, సూచనలు అందజేసి భాగస్వాములు కావాలి" అనే అంశంపై జిల్లా, మండల వివిధ శాఖలు అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నేను అనే కార్యక్రమం ద్వారా తమ ఆలోచనలు, సూచనలు సంక్షిప్తంగా కొద్ది సెకన్ల వీడియో రూపంలో తెలియజేసి, నిర్దేశించిన విధంగా అప్లోడ్ చెయ్యాలని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావనను పెంపొందించడంతో పాటు, వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు ఆలోచనలు, సూచనలను భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నేను అనే కార్యక్రమాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా జాతియస్ఫూర్తితో లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. అన్ని శాఖలు అధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు, పాఠశాలలు, కళాశాలలు విద్యార్థిని, విద్యార్థులు నేను అనే కార్యక్రమాన్ని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలు నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రజలు ఆలోచనలు, సృజనాత్మక సూచనలు భవిష్యత్తు భారత నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలంటే ప్రజల్లో దేశభక్తి, బాధ్యతాయుత పౌరస్ఫూర్తి, అభివృద్ధి పట్ల నిబద్ధత మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. దేశభక్తి భావన పెంపొందించేలా విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వం చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ర్యాలీ నిర్వహించడం, సమావేశాలు నిర్వహించాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చెయ్యాలని, నాటిన మొక్కలను సంరక్షించటం, ఆ మొక్కలకు నామకరణం చేసి ట్రీగార్డులు ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గూగుల్ మీట్ లో జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలి

## రీ-సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణశికి కుర్మనాథ్



రీసర్వే ఆకస్మిక తనిఖీలో సూచనలు చేస్తున్న రాష్ట్ర సర్వే సెటిల్మెంట్ అండ్ లాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ - జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ

**భీమవరం (మొగల్తూరు) బ్యూరో చీఫ్ ఆగష్టు 11 నంది పత్రిక;** భూముల్లో నిర్వహిస్తున్న రీసర్వేల్లో రైతులను భాగస్వాములను చేసేలా ముందుగానే సమాచారం అందించి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని, ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేయాలని రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ లాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ అన్నారు. మంగళవారం ఉదయం పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు, పెరిపాలెం గ్రామాలలో నిర్వహిస్తున్న రీసర్వే కార్యక్రమాన్ని ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ, రెవిన్యూ, సర్వే అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల సమక్షంలో సర్వే జరగడంతో అయన హర్షం వ్యక్తం చేశారు. రీసర్వే లో తప్పులు పునరావృతం కాకుండా పారదర్శకత ఉండేందుకు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. సర్వే మొదలు పెట్టేరోజున తప్పనిసరిగా సంబంధిత రైతు లేదా కుటుంబసభ్యులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, సర్వే పూర్తయిన తరువాత డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా సరిహద్దుల నిర్ణయం రైతు సమక్షంలోనే నిర్వహించాలన్నారు. రైతు చేతికి సరైన కొలతలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం అందజేసే వరకూ సమాచారం తప్పనిసరిగా అందించేలా చూడాలని అధికారులును ఆదేశించారు ఈ సందర్భంగా డైరెక్టర్ కుర్మనాథ్ మాట్లాడుతూ. ప్రస్తుతం రాష్ట్రా వ్యాప్తంగా జరుగుతున్నా రీసర్వే లో తప్పులు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో భూ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించే విధంగా రీసర్వే 2.0 నిర్వహిస్తున్నామన్నారు. రీసర్వే నిర్వహించిన తరువాత నోటీసు రూపంలో రైతు చూపించిన భూ హద్దుల ప్రకారం భూ వివరాలను తెలియజేయడం, డాక్యుమెంట్లతో సరిపోల్చుకుని నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కేవైసీ చేయించడం ద్వారా రైతు సమక్షంలో సర్వే నిర్వహించడంతో పాటు రైతులకు అన్ని విధాలా సమాచారం అందిస్తూ ఎక్కడా రైతులు ఇబ్బంది పడకుండా చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హిస్తున్న రీసర్వేల్లో ఫేజ్-1లో 628, ఫేజ్-2 లో 748, ఫేజ్-3 లో 729, ఫేజ్-4 లో 1645 గ్రామాల్లో నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 2,800 బృందలతో అత్యాధునిక రోవర్స్ తో సర్వే నిర్వహించడం జరుగుతున్నదన్నారు. క్షేత్ర స్థాయిలో భూవివరాలు, డాక్యుమెంట్ పరంగా గల వివరాలను రైతుల సమక్షంలోనే సరిపోల్చుతూ ఇకముందు ఎటు వంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులు సంతృప్తి చెందే విధంగా రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఫేజ్-5 లో రాష్ట్ర వ్యాప్తంగా 1, 343 గ్రామాలలో రైతులతో కలిసిమెలిసి క్షేత్రస్థాయిలో రీసర్వే నిర్వహిస్తున్నామన్నామని, రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో సమస్యలెదురైతే తక్షణ పరిష్కారం చేసే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ విధానాల పరంగా 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు తమ సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె జాషువా, నర్సాపురం డివిజన్ సర్వే ఇన్స్పెక్టర్ ఎం కె కరుణ్ కుమార్ , మండల సర్వేయర్ బి శ్రీనివాస్ , రెవెన్యూ, సర్వే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# 2047 వికసిత్ భారత్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరి ఆలోచనలు, సూచనలు అందజేసి భాగస్వాములు కావాలి

## ప్రతి ఒక్కరూ నేను అనే కార్యక్రమం ద్వారా సంక్షిప్తంగా కొద్ది సెకన్ల వీడియోలో పొందుపరిచి అప్లోడ్ చెయ్యాలి

## నేను అనే కార్యక్రమాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా జాతిస్ఫూర్తితో లక్ష్యాలను అధిగమించాలి

## జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ ...

**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగస్టు 11: నంది పత్రిక** జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరు నుండి మంగళవారం "2047 వికసిత్ భారత్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరి ఆలోచనలు, సూచనలు అందజేసి భాగస్వాములు కావాలి" అనే అంశంపై జిల్లా, మండల వివిధ శాఖలు అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేను అనే కార్యక్రమం ద్వారా తమ ఆలోచనలు, సూచనలు సంక్షిప్తంగా కొద్ది సెకన్ల వీడియో రూపంలో తెలియజేసి, నిర్దేశించిన విధంగా అప్లోడ్ చెయ్యాలని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావనను పెంపొందించడంతో పాటు, వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు ఆలోచనలు, సూచనలను భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నేను అనే కార్యక్రమాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా జాతియస్ఫూర్తితో లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. అన్ని శాఖలు అధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు, పాఠశాలలు, కళాశాలలు విద్యార్థిని, విద్యార్థులు నేను అనే కార్యక్రమాన్ని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలు నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రజలు ఆలోచనలు, సృజనాత్మక సూచనలు భవిష్యత్తు భారత నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలంటే ప్రజల్లో దేశభక్తి, బాధ్యతాయుత పౌరస్ఫూర్తి, అభివృద్ధి పట్ల నిబద్ధత మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. దేశభక్తి భావన పెంపొందించేలా విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వం చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ర్యాలీ నిర్వహించడం, సమావేశాలు నిర్వహించాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చెయ్యాలని, నాటిన మొక్కలను సంరక్షించటం, ఆ మొక్కలకు నామకరణం చేసి ట్రీగార్డులు ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గూగుల్ మీట్ లో జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు ఆయా కార్యాలయంలో పాల్గొన్నారు.



# ఏపీలో సోషల్ మీడియా కార్యకర్తలకు కూటమి పార్టీల హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్‌లోని అధికార ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పక్షాలైన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు తమ సోషల్ మీడియా కార్యకర్తలకు, అభిమానులకు కీలక ఆదేశాలు జారీ చేశాయి. మిత్రపక్షాల నాయకులను గానీ, వారి కుటుంబ సభ్యులను గానీ లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత దూషణలకు, విద్వేషపూరిత ప్రచారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సంయుక్తంగా హెచ్చరించాయి. ఈ మేరకు 'ఎన్డీఏ సోషల్ మీడియా కోఆర్డినేషన్ కమిటీ' పేరుతో ఒక బహిరంగ ప్రకటనను విడుదల చేశాయి.

గత కొంతకాలంగా కూటమి పార్టీల మద్దతుదారుల ముసుగులో కొన్ని నకిలీ ఖాతాలు సోషల్ మీడియాలో చురుగ్గా ఉన్నాయని, వీటి వెనుక వైసీపీ శ్రేణుల హస్తం ఉందని కూటమి నాయకత్వం గుర్తించింది. తెలుగుదేశం కార్యకర్తగా నటిస్తూ పవన్ కల్యాణ్‌పై, జనసేన అభిమాని ముసుగులో చంద్రబాబుపై విమర్శలు చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ప్రకటనలో వివరించారు. ఇటువంటి చర్యల వల్ల అసలైన కార్యకర్తలు ఆవేశానికి లోనై ఒకరినొకరు విమర్శించుకుంటూ, తద్వారా కూటమి ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరహా కుట్రలను తిప్పికొట్టేందుకు అసలైనకార్యకర్తలు, అభిమానులు అత్యంత సంయమనం పాటించాలని మూడు పార్టీల నాయకత్వం కోరింది.

సోషల్ మీడియాలో ఏవైనా అనుమానాస్పద పోస్టులు కనిపిస్తే, వెంటనే స్పందించకుండా సంబంధిత పార్టీల సమన్వయకర్తల దృష్టికి తీసుకురావాలని సూచించింది. ఇకపై మిత్రపక్షాలపై గానీ, నాయకులపై గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత దాడులు, మితిమీరిన విమర్శలు చేయరాదని స్పష్టం చేసింది. అంతర్గత విభేదాలకు తావివ్వకుండా కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేయాలని పార్టీలు పిలుపునిచ్చాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలి



రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాలోని మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు కురుసం సురేష్ అధ్యక్షతన పీవైఎల్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే హామీలు ఇచ్చి చాలా కాలం గడుస్తున్నా వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరించి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నా పథకం అమలుకు సంబంధించి స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సుమారు 16 లక్షల మంది నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వం వెంటనే పథకాన్ని ప్రారంభించి అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో జరిగిన పోరాటాల తరహాలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో పీవైఎల్ జిల్లా నాయకులు పూణెం రవికుమార్, జోగా సతీష్, మంకిడి సాయి కుమార్, బానోత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల విజ్ఞానాభివృద్ధికి పుస్తక పఠనం



భావితరాల విజ్ఞానాభివృద్ధికి పుస్తక పఠనం ఎంతో అవసరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పాఠకుల సౌకర్యార్థం తన సొంత ఖర్చులతో సుమారు రూ.30 వేల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను వితరణ చేశారు. గ్రూప్-1, గ్రూప్-2, ఎస్సై, కానిస్టేబుల్, బ్యాంకింగ్, జూనియర్ లైన్‌మెన్ తదితర పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలతో పాటు ఇండియన్ పాలిటీ, తెలంగాణ చరిత్ర, భారత చరిత్ర, అట్లాస్ తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకాలు మనకు తెలియని ప్రపంచాన్ని పరిచయం చేయడంతో పాటు మన ఆలోచనలు, నడవడికను సక్రమమైన మార్గంలో నడిపిస్తాయని తెలిపారు. భావితరాల విజ్ఞానాభివృద్ధికి పుస్తకానికి మించిన సాధనం లేదన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచిన పుస్తకాలను సద్వినియోగం చేసుకుని విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకులు చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఔదార్యాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు జి. విజేందర్, రుద్రారపు వీరేందర్, నరసింగం శ్రీనివాస్, మందుల రఘు, భూలక్ష్మి యాదమ్మతో పాటు గ్రంథాలయ పాఠకులు గోపాల్, నవీన్, సురేష్, ప్రవల్లిక, జ్యోతి, శారద తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



దామెర మండలం ఊరుగొండ గ్రామంలో రెడ్డి సంఘం సభ్యుడు దామసాని శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఊరుగొండలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి, భరోసా కల్పించారు. తామున్నామంటూ రెడ్డీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.10వేలు, రెడ్డి బంధువుల ఆధ్వర్యంలో రూ. 27వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు లక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు మల్లాడి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ లు బొల్లు సమ్మిరెడ్డి, గోగుల సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ నంద్యాల శ్రవణ్ రెడ్డి, కునాటి సునీల్ రెడ్డి, లక్కిడి చెన్నారెడ్డి, మల్లాడి కృష్ణారెడ్డి, పెంద్యాల మధుకర్ రెడ్డి, పెంద్యాల మల్లారెడ్డి, పెంద్యాల రవీందర్ రెడ్డి, లక్కిడి లక్ష్మారెడ్డి, లక్కిడి మల్లారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## యాదవ్ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక











మహబూబాబాద్ పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్ష పదవికి సంద మహేష్, కార్యదర్శి పదవికి నేతుల రాకేష్, కోశాధికారి పదవికి జీలుగుల అనిల్ కుమార్ ఆదివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఆయా పదవులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ముగ్గురిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యాదవ సంఘం పెద్దలు, యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యాదవ సంఘం పెద్దలు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా యాదవ సంఘం కమిటీ హాల్ అభివృద్ధితో పాటు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటామని తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నికతో యాదవ యువతలో నూతన ఉత్సాహం నెలకొంది. సంఘ అభివృద్ధి, యువత ఐక్యత, సామాజిక కార్యక్రమాల్లో మరింత చురుకైన పాత్ర పోషించేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని యాదవ సంఘం పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు నేతుల వెంకన్న, కార్యదర్శి గంద్రకోటి కుమార్, కోశాధికారి బెల్లి రాజు, బత్తుల మల్లేష్, బెల్లి రాములు, రేఖ నవీన్, రేఖ రాజేష్, చిన్నబోయిన మధు, వజ్రం రవి, పెద్దబోయిన రవి, బెల్లి రమేష్, పనికర మల్లేష్, రాజేష్, రాకేష్, గౌతమ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పనికి రాని పరికరాలు పీహెచ్సీలో ఇబ్బందులు

మంగపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత కొన్ని నెలలుగా కంప్యూటర్ కు సంబందించిన ప్రింటర్ పనిచేయక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఆసుపత్రికి వచ్చే రోగులకు, వ్యాధి గ్రస్తులకు అనేక రకాల సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు ప్రభుత్వం లక్షలు వెచ్చిస్తుంది కానీ కింది స్థాయిలో సరైన సౌకర్యాలు లభించక ఆసుపత్రికి వచ్చే రోగులు అవస్థలు పడుతున్నారని ఆరోపణలున్నాయి. అదీకాక ఆసుపత్రిలోని ప్రింటర్ పనిచేయక నెలలు గడుస్తున్నా వైద్యులకు ఎలాంటి పట్టింపు లేనట్లు కనిపిస్తుంది. దీంతో ఆసుపత్రికి వచ్చే వ్యాధి గ్రస్తుల నుంచి రక్త నమూనాలు సేకరించి ములుగు ఏరియా ఆసుపత్రికి పంపిస్తుంటారు. వారికి వచ్చిన రిపోర్టులను ఆసుపత్రిలోని ప్రింట్ మిషన్ నుంచి ప్రింటు తీసుకోవాల్సి ఉంటుంది. కాని ప్రింటర్ పని చేయక అధికారుల పట్టింపు లేకపోవడంతో ఆ ప్రక్రియ కుంటుబడి రోగులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రింట్ మిషన్ ఆపరేటర్ విధులు నిర్వహించాల్సిన సిబ్బంది కూడా డుమ్మాకొడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఐతే నెలలో పట్టుమని వారం రోజులు కూడా విధులు నిర్వహించకున్నా సంబందిత అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయం.



## విద్యుత్ వినియోగదారుల సదస్సు చైర్మపర్సన్ నాగప్రసాద్



వెంకటాపూర్ మండల కేంద్రంలోని 33/11 కేవీ వెంకటాపుర్ సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు టీజీఎన్పీ డీసీఎల్ ఆధ్వర్యంలో బుదవారం ఏర్పాటు చేయనున్నట్లుగా విద్యుత్ వినియోగదారుల ఫోరం ఛైర్‌పర్సన్ నాగప్రసాద్ తేలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ మార్పు, వోల్టేజ్ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికి హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరీ మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాత పూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం. 10.30 నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు స్వీకరించబడునన్నారు. కావున మల్లంపల్లి, ములుగు, వెంకటా పుర్, పసర, తాడ్వాయి సెక్షన్ పరిధి లోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ములుగు డివిజనల్ ఇంజనీర్ కన్న రాజు ఒక ప్రకటన లో తెలిపారు.

# ఆకాశం వైపు అన్నదాత చూపు



నిన్న, మొన్నటి వరకు అడపా దడపా కురిసిన వర్షాలు అన్నదాతకు కాస్త ఊరటిచ్చాయి. కానీ విస్తారంగా భారీ వర్షాలు కురవకపోవడంతో పంటల సాగు నెమ్మదిగా సాగుతుంది. దీంతో నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో రైతులు వరి నాట్లు వేస్తుండగా, వర్షం పై ఆధారపడిన రైతులు మాత్రం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కాగా వాతావరణం తేమగానే ఉంటుంది కానీ నీటి వరణులు లేక చెరువులు, కుంటలు వెలవెల బోతున్నాయి. దీంతో వానాకాలం సీజన్లో మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు 11 వేల ఎకరాల్లో వరి నాట్లు వేశారని అధికారులు అంచనా వేస్తున్నారు.

**నీరు లేక వెలవెలబోతున్న చెరువులు, కుంటలు**

జూలై నెలలో కురిసిన వర్షంతో రైతులకు కాస్త ఊరట లభించింది. వర్షాభావంతో మందగించిన వ్యవసాయ పనులకు వర్షం ఊత మిచ్చింది. అయితే మండలం లో నెలకొన్న లోటు పూర్తిగా పోవాలంటే రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు అవసరం అవుతాయని పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. కాగా మండలంలో 100 ఎకరాలకు పైన ఉన్న చెరువులు సుమారు 15 ఉండగా , 100 ఎకరాలకు కింద ఉన్న చెరువులు 99 ఉన్నాకూడా ఏ ఒక్క చెరువులో కూడా 50% శాతం నీరు లేదని ఇరిగేషన్ శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో ప్రత్యామ్నాయ పంటలు అయినా పెసర, మినుములు, నువ్వులు, జొన్న సాగు







చేయాలని అధికారులు చెబుతున్నా కూడా రైతులు వరి సాగు వైపే అత్యధికంగా మొగ్గు చూపారు. లోటు వర్షపాతం నమోదు మంద శ్రీనివాస్ (రైతు) ఈ సీజన్లో ఒక్క భారీ వర్షం అయినా పడలేదు. చెరువులు నిండితేనే పంటలకు నీరు అందుతుంది. ముసురు వర్షంతో చెరువులోకి కొద్దిగా నీరు చేరింది. చెరువులు నిండాలంటే భారీ వర్షాలు పడాలి. తప్పని వ్యవసాయ పనులు గాలి రాజుకుమార్ (రైతు) ముసురు వర్షం తప్ప భారీ వర్షాలు లేవు.చెరువులోనూ, కుంటలోనూ నీరు నిండలేదు.నిండు వర్షాకాలంలోనూ నీళ్లు లేకపోతున్నాయి.బోర్లలో నీరు ఉన్న రైతులు వరినట్లు వేసుకున్నారు. భారీ వర్షాల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నాము. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని అధికారుల సూచన శైలజ (మండల వ్యవసాయ శాఖ అధికారి)

ఎల్ నీనో ప్రభావం తో

వర్షాలు ఆలస్యమావడం తో వరి సాగు కూడా కొంత ఆలస్యమైన, మండలంలో ఇప్పటి వరకు సుమారు 80% మేర వరి సాగు పూర్తయింది. గత వర్షాకాలం వరి 6208 హెక్టర్లాలో, పత్తి-2548 హెక్టర్ లో, మిరప-358 హెక్టర్ ల్లో సాగు చెస్తున్నారు.

ఐతే రైతులు అధిక దిగుబడుల కోసం వ్యవసాయ శాఖ సూచించే యాజమాన్య పద్ధతులను పాటించాలని, రైతులు ప్రత్యామ్నాయ పంటలపై అంతగా శ్రద్ధ చూపడం లేదని రైతులకూ అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. అదీకాక అవసరమైన ఎరువులు, విత్తనాలు రైతులకు మండలంలో తగినంత అందుబాటులో ఉన్నాయని శైలజ తెలిపారు.

# ఇంటింటి వైద్య పరీక్షల సర్వే



నుగూరు వెంకటాపురం మండలం ఆలుబాక పంచాయతీ పరిధిలోని ముత్తారం గ్రామంలో మంగళవారం ఇంటింటి మలేరియా సర్వే, జాతీయ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఐతే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ఈ కార్యక్రమం చేపట్టారు. కాగా ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి మలేరియా, రక్తపూత సేకరణ, ఆర్టీ పరీక్షలు చేపట్టారు. ?ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు వైద్య సిబ్బంది సూచించారు.

అదీకాక డ్రై డే ప్రాముఖ్యతను వివరిస్తూ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు కాచి చల్లార్చిన నీటినే వడకట్టి తాగాలని సూచించారు. అంతేకాక రాత్రిపూట జ్వరం, రెండు వారాలకు మించి దగ్గు, కఫంలో రక్తం పడటం, బరువు తగ్గడం తదితర లక్షణాలున్న వారిని గుర్తించి ప్రత్యేకంగా ఎక్స్‌రే స్క్రీనింగ్ చేశారు. అనంతరం శిబిరంలో 62 మందికి హెల్త్ చెకప్, 72 మందికి ఎక్స్‌రే స్క్రీనింగ్ నిర్వహించి. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కుప్పిలి కోటిరెడ్డి, ఎస్టీఎస్ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్లు మోహన్‌కృష్ణ, చిన్న వెంకటేష్, టీబీ అలెర్ట్ కోఆర్డినేటర్ రాజు, ఎక్స్‌రే టెక్నీషియన్ సంతోష్, కమ్యూనిటీ మొబిలైజర్ విజయ్‌కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులో లక్ష్యాలను ఎంచుకోవాలి ప్రొఫెసర్ మల్లేశం

బండారుపల్లి పీఎం తెలంగాణ మోడల్ స్కూల్ ఽ జూనియర్ కాలేజీలో బాలికా విద్యార్థినులతో ఆదర్శ వ్యక్తి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె మల్లేశం ఆదర్శ వ్యక్తిగా పాల్గొని బాలికా విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అనుభవాలను విలువైన సూచనలను ప్రేరణాత్మక సందేశాలను విద్యార్థినులతో



పంచుకున్నారు. అంతేకాక విద్యార్థినులు కష్టపడి చదవాలని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు.



అనంతరం విద్యార్థినులకు తమ విలువైన సమయాన్ని కేటాయించి వారిని ప్రోత్సహించి స్ఫూర్తినిచ్చిన ప్రొఫెసర్ కె. మల్లేశంకి పాఠశాల యాజమాన్యం, బోధనా సిబ్బంది విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవకి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి




మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు సూచించారు. మంగళవారం జిల్లాలోని ఎన్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్‌హాల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి న్యాయవాది నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు చిన్న మల్లారెడ్డి, రాజ్ కృష్ణ, ఆనంద్‌కుమార్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటి దుష్ప్రభావాలు, మాదకద్రవ్యాల కారణంగా తలెత్తే సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు.ఽఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబాలపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం న్యాయ వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవలు, న్యాయ సహాయం పొందే విధానం గురించి విద్యార్థులకు వివరించారు. పోక్సో చట్టం నిబంధనలు, బాలల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, అవసరమైన సమయంలో న్యాయ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు న్యాయస్థానాన్ని సందర్శించి న్యాయ వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకోవాలని



ఆహ్వానించారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్-1, 2 యూనిట్ అధికారులు డాక్టర్ బి. రాజశేఖర్, శ్రీమతి అన్నపూర్ణ, యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయకర్త డా. మసూద్ అహ్మద్ మొహమ్మది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చ. శ్రీనివాసులు, ఐక్యూఏసీ సమన్వయకర్త జె. అనిల్ కుమార్, కెరీర్ గైడెన్స్ సమన్వయకర్త డా. బి.ఎం. వినోద్ కుమార్, ప్లేస్‌మెంట్ సెల్ సమన్వయకర్త డా. ఎస్.కె. ఖాసిం షా, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎం. సుమన్, డా. కె. సుమలత, డా. వీరు, డా. పి. ఉపేందర్, రవితేజ, డా. రాజు, అక్షయ్ కుమార్ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండె ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

గుండె రక్తనాళాల్లో ఏర్పడే బ్లాకేజీలను సకాలంలో గుర్తించి, సరైన సమయంలో చికిత్స అందించేందుకు యాంజియోగ్రఫీ కీలకమైన పరీక్షగా ఉపయోగపడుతుందని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. గుండె సంబంధిత లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌లో యాంజియోగ్రఫీ ప్రాధాన్యత, గుండె రక్తనాళాల్లో బ్లాకేజీల గుర్తింపు, సకాలంలో గుండె పరీక్షల అవసరంపై మంగళవారం ప్రత్యేక ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. సంతోష్, డా. శ్రవణ్, డా. షఫీ పాల్గొని యాంజియోగ్రఫీకి సంబంధించిన పలు అంశాలను వివరించారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు వైద్యులు సమాధానాలు ఇచ్చారు. యాంజియోగ్రఫీ అంటే ఏమిటి, ఏ సందర్భాల్లో చేయాల్సి ఉంటుంది, గుండె రక్తనాళాల్లో బ్లాకేజీలను గుర్తించడంలో దాని పాత్ర ఏమిటి వంటి అంశాలను వైద్యులు వివరించారు. ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధికంగా చెమటలు పట్టడం, అసౌకర్యం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కార్డియాలజిస్టును సంప్రదించాలని సూచించారు. రోగి లక్షణాలు, వైద్య చరిత్ర, గుండె జబ్బులకు సంబంధించిన ప్రమాద



కారకాలు, ఇతర గుండె పరీక్షల ఫలితాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే యాంజియోగ్రఫీ అవసరమా లేదా అనే నిర్ణయం తీసుకుంటామని వైద్యులు తెలిపారు. బ్లాకేజీలను సకాలంలో గుర్తించడం ద్వారా తగిన చికిత్స అందించి తీవ్రమైన గుండె సమస్యలను నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం, ధూమపానం, కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర, శారీరక శ్రమ లేకపోవడం వంటి ప్రమాద కారకాలు ఉన్నవారు గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వయస్సు, వ్యక్తిగత ప్రమాద కారకాలను బట్టి వైద్యుల సలహాతో అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కొన్ని సందర్భాల్లో గుండె జబ్బులు స్పష్టమైన లక్షణాలు లేకుండానే ఉండవచ్చని వైద్యులు హెచ్చరించారు.

అందువల్ల లక్షణాలు లేవని నిర్లక్ష్యం చేయకుండా, ప్రమాద కారకాలు ఉన్నవారు వైద్యుల సూచన మేరకు గుండె పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని వివరించారు. యాంజియోగ్రఫీ చేసే విధానం, దాని భద్రత, గుండె రక్తనాళాల బ్లాకేజీలను గుర్తించడంలో దాని ప్రాధాన్యత, సరైన సమయంలో వైద్య నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం వంటి అంశాలపై కూడా ప్రెస్‌మీట్‌లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ సెంటర్ హెడ్ నమ్రత, జిఎం హరినాథ్, మార్కెటింగ్ హెడ్ ప్రవీణ్, ఆసుపత్రి సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్



బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో 7.5 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, వెంటనే స్పందించి ఈ నిధులను మంజూరు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుంచు మమత,వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్, చెరుకుపల్లి మనీషా,గుగులోత్ బద్రు నాయక్,బానోత్ సరిత,సపవత్ అనిత, గ్రామ కార్యదర్శి బాధవత్ సరిత,మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,చుంచు వెంకటయ్య,గంగావత్ రాంకీ నాయక్, చుంచు సాయికిరణ్,గుగులోత్ వెంకటేష్,చుంచు సైదులు, సపవత్ సంతోష్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికీ నిధుల మంజూరు చెయ్యండి



బయ్యారం మండలంలోని జగ్గుతండ, నామాలపాడు, కాచనపల్లి గ్రామపంచాయతీల అభివృద్ధి పనుల కోసం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతూ ములుగు క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను మంగళవారం బయ్యారం మండల సర్పంచ్‌లు బొల్లి జయంతి వెంకటకృష్ణ, వర్స దీపిక ప్రకాష్ దొర,యా లం రేవతి మర్యాదపూ ర్వకంగా కలిసి వినతి పత్రం అందజే శారు. గ్రామాల్లో మౌలిక వసతులు,కనీస సౌకర్యాలు,పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి తక్షణమే ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని సర్పంచ్‌లు కోరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని,నిధుల విడుదలకు,పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు అలెం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## పప్పుధాన్యాలను సాగు చేయాలని రైతులకు అవగాహన



ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వరి పంటకు ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాల పంటలను సాగు చేయాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి కే.రాజు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కొత్తపేట పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ అధ్యక్షతన బయ్యారం పెద్ద చెరువు ఆయకట్టు పరిధిలో వరి సాగు చేస్తున్న రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నీటి లభ్యతపైన విస్తృతంగా చర్చించి,పంటల వైవిధ్యీకరణపై అధికారులు అవగాహన కల్పించారు.రైతులకు మెరుగైన ఆదాయం లభించేలా పెసర, మినుము,కంది తదితర పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా పెద్ద చెరువు నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ వరికి ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలను సామూహికంగా సాగు చేయాలని రైతులను ప్రోత్సహించారు.అధికారుల సూచనలతో కొత్తపేట గ్రామానికి చెందిన రైతు పుల్లూరి బాలరాజు తన 2 ఎకరాల భూమిలో పెసర పంటను సాగు చేయడం ప్రారంభించి ఇతర రైతులకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నారని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు,పలువురు రైతులు పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అదే సమయంలో తరత రాలుగా పోడు సాగుపై ఆధారపడి జీవిస్తున్న రైతుల జీవనోపాధి దెబ్బతినకుండా అధికా రులు మానవతా దృక్ప థంతో వ్యవహరిం చాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య స్పష్టం చేశారు. మంగళవారం నిమ్మగూడెం గ్రామంలోని ముసలమ్మ తోగు, తక్కెళ్లగూడెం ప్రాంతాల్లో నెలకొన్న పోడు భూముల సమస్యపై స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి, అటవీ శాఖ అధికారులతో కలిసి ఆయన గుత్తి కోయలతో ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా యానయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, రైతులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అంతేకాక కొత్తగా అడవులను నరికి పోడు చేయవద్దని, ఇప్పటికే సాగులో ఉన్న పాత పోడు భూములను మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీశాఖ అధికారులు జోక్యం చేసుకోవద్దని, ట్రెంచ్‌లు తవ్వి రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా చట్టపరమైన పరిష్కార మార్గాలను అన్వేషించాలని, రైతులు-అటవీ శాఖ మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వితంతు, ఒంటరి మహిళ, వికలాంగుల, గీతా, బీడీ పించన్లు ప్రారంభం



వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళ పెన్షన్స్ కి సంబంధించిన ఆన్లైన్ పోర్టల్ ఓపెన్ అవ్వడం జరిగిందని మండల అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత 5 సంవత్సరాల తర్వాత సైట్ ఓపెన్ కావడంతో పెన్షన్ లకు దరఖాస్తు చేసిన వారు, చేయని వారు బుధవారం గ్రామ పంచాయతీ వద్దకి వెళ్లి దరఖాస్తు చేసిన వారు ఇంకో ఫారమ్ నింపాలి, అలాగే దరఖాస్తు చేయని వారు గ్రామపంచాయతి వద్ద అప్లై చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అదీకాక వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ, కళ్ళు గీత కార్మికులు, బీడీ కార్మికులు పెన్షన్ లకు మాత్రమే ఓపెన్ అయిందని, వృద్ధాప్య పెన్షన్ లకు సంభందించిన సైట్ ఇంకా ప్రారంభం కాలేదని ప్రకటనలో పేర్కొన్నారు.

## వీవో భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి



నుగూరు వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామపంచాయతీలో వీవో ల సమావేశ భవన నిర్మాణానికి తక్షణమే ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం గ్రామ సర్పంచ్ మడే భీమేశ్వరి, వీవో కోడారి జ్యోతి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోల సమావేశ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని, భవనం నిర్మించడానికి అనువైన స్థలం లేకపోవడంతో పనులు ప్రారంభించలేక పోతున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, భవన నిర్మాణానికి స్థలం కెటాయించాలని సర్పంచ్ తహశీల్దార్ వేణుగోపాల్ కు వినతి సమర్పించారు. దింతో తహసీల్దార్ సానుకూలంగా స్పందించి గ్రామస్తులందరికీ అనుకూలంగా ఉండే ప్రభుత్వ స్థలాన్ని త్వరలోనే గుర్తించి భవన నిర్మాణానికి కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారని సర్పంచ్ భీమేశ్వరి తెలిపారు.

## నాగారం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సేవలు, పౌష్టికాహారం, మౌలిక వసతులు, హాజరు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కేంద్రంలో రికార్డులు, పిల్లల హాజరు వివరాలు, పరిసరాల పరిశు భ్రతను కూడా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. చిన్నారులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రాణి, టీచర్లు రమ, కవిత, హెల్పర్ శాల్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బెదిరింపుల ఆరోపణలు.. పుల్వామా బీజేపీ చీఫ్‌పై సస్పెన్షన్

జమ్మూ కశ్మీర్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) క్రమశిక్షణా చర్యలను వేగవంతం చేసింది. వసూళ్ల (ఎక్స్‌టార్షన్) కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో పుల్వామా జిల్లా అధ్యక్షుడు ఇంజనీర్ సయ్యద్ షౌకత్ గయూర్ ఆంద్రాబీని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి సస్పెండ్ చేసింది. ఈ కేసులో విచారణ పూర్తయ్యే వరకు ఆయన సస్పెన్షన్ కొనసాగుతుందని పార్టీ మంగళవారం స్పష్టం చేసింది. జమ్మూ కశ్మీర్ బీజేపీ క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ అడ్వకేట్ సునీల్ సేఠి సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సత్ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అన్వర్ ఖాన్‌లతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఈ చర్యకు ఆమోదం లభించింది. ప్రజా జీవితంలో క్రమశిక్షణ, నైతికత, సమగ్రతలకు తమ పార్టీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని బీజేపీ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొంది.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా హరికృష్ణ



జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన బాధ్యతలకు ఎంపికైన నాయకులకు నియామక పత్రాలు మంగళవారం మంత్రి సీతక్క చేతుల మీదుగా అందజేశారు. కాగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి ఈ పత్రాలను నాయకులకు పంపిణీ చేశారు. ఈ నియామకాలలో భాగంగా ఎస్సీ సెల్ మంగపేట మండల అధ్యక్షుడిగా బసారికారి హరికృష్ణ, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా పల్లికొండ యాదగిరి, మైప లాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏంపెల్లి వీరస్వామి, జిల్లా కార్యదర్శిగా మూగల చంటి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీలో బాధ్యతలు అప్పగించిన మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వల్లెపల్లి శివప్రసాద్, మండల మాజీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, ఏటూరునాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు తో పాటు తమ నియామకానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, క్రమశిక్షణకు కట్టుబడి పని చేస్తామని, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత విస్తరించేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి



మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి ఈ నెల 16న ములుగు జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ములుగు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంతేకాక ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పార్టీ నాయకులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అదీకాక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఐతే సీఎం పర్యటనను విజయవంతం చేయడం ద్వారా ములుగు జిల్లా కాంగ్రెస్ శ్రేణుల ఐక్యత బలాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా కార్మికశాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య తో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీలోజిపల్లిలో పచ్చదనం పరవళ్లు.. 800 మొక్కల హరితోత్సవం!



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్--శ్రీమతి రోహిణి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండి నియోజకవర్గంలోని నీలోజిపల్లి గ్రామంలో 800 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినిపల్లి రవీందర్ రావు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో-ఫౌండర్ రాఘవేందర్ యాదవ్ పాల్గొని మొక్కలు నాటారు. ఉదయం శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కరీంనగర్--సిరిసిల్ల ప్రధాన రహదారిపై నీలోజిపల్లి గ్రామ సరిహద్దులో రోడ్డు డివైడర్‌పై 800 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**మొక్కలు నాటడం ఆనందంగా ఉంది: సుంకె రవిశంకర్**

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.. జోగినిపల్లి సంతోష్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నీలోజిపల్లిలో 800 మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయ మన్నారు. గతంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా నాటిన మొక్కలు ప్రస్తుతం నాలుగేళ్ల వృక్షాలుగా ఎదిగి గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నా యని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే పర్యావరణ సమతుల్యతను కాపాడుకో వచ్చని అన్నారు. విస్తృతంగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణ పరిస్థితు లను సమతుల్యం చేయడంలో దోహదపడుతుందని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందితే రైతులకు కూడా అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడి మంచి పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మొక్కలు మనుషులతో పాటు సకల జీవరాశులకు నీడను, పక్షులకు గూడును అందిస్తాయని తెలిపారు. కోట్లాది మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు మెరుగైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్న జోగినిపల్లి సంతోష్ కుమార్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

**సర్పంచ్ భాస్కర్ రెడ్డి చొరవకు అభినందనలు**

గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ 800 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్ అనుముల భాస్కర్ రెడ్డి చొరవను నాయకులు, గ్రామ ప్రజలు అభినందించారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రకృతి ప్రేమికులను సమన్వయం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు. గ్రామంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

**హరిత ఉద్యమానికి స్ఫూర్తిగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్**

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడంలో జోగినిపల్లి సంతోష్ కుమార్ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాలని కోరారు.

**భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు**

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ జెడ్పీటీసీలు ఉమా కొండయ్య, కొంకటి లచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సత్తినేని మాధవ్, మానువాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్, దేశాయిపల్లె సర్పంచ్ భాగ్యలక్ష్మి--శ్రీనివాస్ రెడ్డి, కొంకటి శేఖర్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు, మాజీ ఎంపీట ీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. నీలోజిపల్లి గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ బాలకిషన్, ఉపసర్పంచ్ కుసుంబ మహేందర్, వార్డు సభ్యులు ఉమ్మారెడ్డి శైలజ, అనిల్ రెడ్డి, గూడ రమ్యశ్రీ బాలకిషన్, ఆవుల కవిత మల్లయ్య, కుడుకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు గోనె అనంతరెడ్డి, జక్కని లక్ష్మీనారాయణ, ఎర్ర మల్లయ్య, ఎర్ర ప్రతాప్ రెడ్డి, తిమ్మాపురం సతీష్, కొనుకటి చంద్రయ్య, ఎల్ల లింగారెడ్డి, పెంతల బాల్ రెడ్డి, పెంతల రాజు, అనుముల దేవయ్య, చెంచు సంపత్, ఎల్ల కిషన్ రెడ్డి, అనుముల నాగరాజు, కడుదుల తిరుపతి, అనుముల రాజు, కొనుకటి మల్లికార్జున్, గూడ రమేష్, కొనుకటి మహేందర్, ఆవుల రాములు, మస్కు నాగరాజు, అనుముల శ్రీనివాస్, ఎర్ర సతీష్, ఆవుల లక్ష్మణ్, అనుముల రాంరెడ్డి, కొండాపురం మల్లయ్య, సింగిరెడ్డి శ్రీనివాస్, సింగిరెడ్డి మల్లయ్య, సింగిరెడ్డి లక్ష్మణ్, ఎర్ర పెద్ద కిషన్, ఎర్ర కిషన్, ఆవుల నాగరాజు, అనుముల మల్లయ్య, కొనుకటి తిరుపతి (రాములు), ఆవుల రాజేశం, ఆవుల రాజు, కొనుకటి అంజనకుమార్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 800 మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నీలోజిపల్లిలో హరితోత్సవం ఉత్సాహభరితంగా సాగింది. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.



## బాధిత కుటుంబానికి అండ



మంగపేట మండలం పూరేడుపల్లి గ్రామానికి చెందిన కొడారి శారద (26) ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. అంతేకాక ?వారి నివాసానికి వెళ్లిన నాగ రమేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం శారద దశదిన కర్మల నిర్వహణ నిమిత్తం ట్రస్ట్ తరఫున 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పూరేడుపల్లి మాజీ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొప్పుల మాణిక్యం, మండల సీనియర్ నాయకులు అయూబ్, సంపత్ రెడ్డి, ఈర్ల గోపాల్, యూత్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, సింగ రాము, రాజకుమార్, ఎస్కే రహిమత్, జగన్, ఎస్కే అప్రోచ్, ఎండి నజ్మా, బాడిశ నవీన్, కొమరం పుల్లారావు, మునిగేలా మహేష్, మండల సంతోష్, నిట్టా బన్ను (శ్యామ్), ఇందారపు రమేష్, మంచెర్ల వంశీ, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఐదు లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడవాల జ్యోతిలక్ష్మణ్ గిరి నాగభూషణం బండ శంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జెల్ల రవీందర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరిహరక్షేత్రం అయ్యప్పస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు పట్టణంలోని శ్రీహరిహరక్షేత్ర అయ్యప్పస్వామి దేవాలయాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ మేరకు దేవాలయ ప్రధాన అర్చకులు ప్రదీపన్ శర్మ స్వాగతం పలుకగా అనంతరం ప్రత్యేకపూజలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయాన్ని సందర్శించినవారిలో ఇల్లందు నియోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, గణేశన్, సదానందం, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.





## రష్యా చమురుపై ఆంక్షలు.. ఇంధన వనరుల కోసం భారత్ కొత్త దారులు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ఇంధన సరఫరా గొలుసులో ఆటంకాలు ఎదురవుతున్న నేపథ్యంలో, భారత ఇంధన భద్రతను పటిష్ఠం చేసేందుకు ప్రత్యామ్నాయ వనరులపై దృష్టి సారించినట్లు విదేశాంగ శాఖ మంగళవారం వెల్లడించింది. దేశ ప్రయోజనాలు, జాతీయ ప్రాధాన్యతల మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com